PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 249 | విజయవాడ, బుధవారం 12 ఏప్రిల్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 12 April 2023 | Rs

మురిసిన ముంబయి

- రోహిత్ శర్మ అర్ధసెంచరీ
- ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు

లోపలి పేజీలో..

అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు పూలే

- సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

లోపలి పేజీలో..

రాజుకుంటున్న 'ఉక్కు' ఉద్యమం

తెలంగాణ వైఖరితో ఆత్మరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం

స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన సింగరేణి అధికారుల బృందం

ప్రజాశక్తి- యంత్రాంగం

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ వ్యతిరేక ఉద్యమం రాజుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వ వైఖరితో మన రాష్ట్ర ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను, రెండు తెలుగు రాష్ట్రాల పెద్దల ప్రకటనలను కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఒకవేళ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బిడ్డింగ్‌కు పెడితే, తెలంగాణ ప్రభుత్వం ఆ బిడ్డింగ్‌లో పాల్గొని స్వాధీనం చేసుకుంటుందంటూ బిఆర్‌ఎస్ నాయకులు, తెలంగాణ మంత్రి కెటిఆర్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు తెలంగాణ సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ డైరెక్టర్ల బృందం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు మంగళవారం విచ్చేసింది. ఈ బృందంలో సింగరేణి కాలరీస్ డైరెక్టర్ సత్యనారాయణరావు, సుబ్బారావు, బలరామ్, ఇద్దరు జనరల్ మేనేజర్లు ఉన్నారు. స్టీల్ సిఎండి లేకపోవడంతో విశాఖ ఉక్కు పరిపాలనా భవనంలో మార్కెటింగ్ ఉన్నతాధికారులను కలిసి చర్చించారు. అనంతరం స్టీల్ డైరెక్టర్లు వేణుగోపాలరావు, భగీచి, మహంతిలతో చర్చలు జరిపారు. ఈ బృందానికి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు, వై.మస్తానప్ప, సిహెచ్.సన్యాసిరావు, వరసాల శ్రీనివాస్ తదితరులు స్వాగతం పలికారు. ప్రజల సంపద ప్రజలకే చెందే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.

జగన్ సర్కారుకు చెంపపెట్టు : సిఐటియు

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటుపరం కాకుండా బిడ్ వేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని, జగన్ ప్రభుత్వానికి ఇదో చెంపపెట్టని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్

సింగరేణి డైరెక్టర్ల బృందానికి స్వాగతం పలుకుతున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు

సిహెచ్.నర్సింగరావు అన్నారు. జగదాంబ సెంటర్‌లోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏ భారీ పరిశ్రమనైనా కేంద్ర ప్రభుత్వం ప్రయివేటుపరం చేస్తానంటే ఆ రాష్ట్ర ప్రభుత్వమే ఆ పరిశ్రమను కొనాలని, సింగరేణిని బిజెపి ప్రభుత్వం ప్రయివేటుపరం చేస్తానంటే తెలంగాణ సర్కారు ముందుకు రావడంతో కేంద్రం తోకముడిచిందని గుర్తు చేశారు. ఇలాంటి ప్రకటన వైసిపి ప్రభుత్వం చేయకపోవడం వెనుక ఎపిలో కేంద్ర ప్రభుత్వ కుట్రల్లో జగన్ సర్కారు భాగస్వామ్యముందా? అని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రంతో పోరాడలేకపోతే బోనులో మొదట ముద్దాయిగా జగన్ నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు. విశాఖ స్టీల్‌ను అమ్ముతామంటూ రెండున్నరేళ్లుగా కేంద్రం పదేపదే చెబుతుంటే, 22 మంది ఎంపిలున్న వైసిపి ఏం చేస్తోందని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వానికి ఇప్పటికైనా స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాలన్న దృష్టి ఉంటే తక్షణమే రూ.1000 కోట్లు మూలధనం, ముడిసరుకు కేటాయించాలని, ప్లాంట్ పరిరక్షణకు కృషి చేయాలని, సొంత గనుల కేటాయింపునకు, ముడిసరుకు వచ్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

ప్రయివేటీకరణ వద్దని కేంద్రాన్ని కోరాం : సజ్జల రామకృష్ణారెడ్డి

విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై తమ పార్టీ విధానం, ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పులేదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పునరుద్ఘాటించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మంగళవారం మాట్లాడారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇఒఐ బిడ్ వేయాలని నిర్ణయం తీసుకుంటే అది వైసిపి ప్రభుత్వ వైఫల్యంగా దుష్ప్రచారం చేయడం తగదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై అందరి కంటే ముందుగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి స్పందించారని, స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ కేటాయించాలని కేంద్రాన్ని కోరారని తెలిపారు. సంస్కరణల పేరుతో చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రభుత్వ సంస్థలను మూసివేశారని, విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని అన్నారు. విజయవాడలో మీడియాతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్రయివేటీకరణకు బిఆర్‌ఎస్ వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలా

మిగతా 5లో

ఈ ఏడాది సాధారణ వర్షపాతమే

- ఐఎండి అంచనా
- రాష్ట్రంలోనూ అంతే

న్యూఢిల్లీ : ఈ సంవత్సరం సాధారణ వర్షపాతమే నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేసింది. ఈ ఏడాది జూన్-సెప్టెంబర్ మధ్యకాలంలో వచ్చే నైరుతి రుతుపవనాల కారణంగా 96 శాతం వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈ నాలుగు నెలల కాలంలో సగటున 83.5 సెంటీమీటర్ల వర్షం కురుస్తుందని పేర్కొంది. తూర్పు, ఈశాన్య భారతంలోనూ, కొన్ని వాయవ్య ప్రాంతాలలోనూ సాధారణ వర్షపాతమే నమోదవుతుంది. కర్ణాటక, కేరళ, గోవా, ఆంధ్రప్రదేశ్, దక్షిణ తెలంగాణ, తమిళనాడులో కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. వాయవ్య, పశ్చిమ-మధ్య, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం నుండి అంతకంటే తక్కువ వర్షపాతం నమోదవుతుంది. పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లో మాత్రం సాధారణం నుండి అంతకంటే ఎక్కువ వర్షం పడుతుంది.

రుతుపవనాల కాలంలో ఎల్‌నినో ప్రభావం కన్పిస్తుందని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర చెప్పారు. రుతుపవనాల ద్వితీయార్థంలో ఇది కన్పిస్తుందని తెలిపారు. అయితే ఎల్‌నినో ప్రభావం ఉన్న ప్రతిసారీ రుతుపవనాలు నిరాశాజనకంగా ఏమీ ఉండవని అన్నారు. 1951 నుండి 2021 వరకూ 15 సార్లు ఎల్‌నినో ప్రభావం కన్పించిందని, వీటిలో ఆరు సంవత్సరాలలో సాధారణం లేదా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని వివరించారు. ఎల్‌నినో పరిస్థితులు, హిందూ మహాసముద్ర ధృవప్రాంతం, ఉత్తరార్ధగోళం-యురేసియాలో మంచుకురిసే ప్రాంతం రుతుపవనాలపై ప్రభావం చూపుతాయని అన్నారు. ఎల్‌నినో పరిస్థితులు సాధారణంగానే ఉంటాయని, బలంగా ఉండవని మహాపాత్ర చెప్పారు.

మండుటెండలో దీక్ష చేస్తున్న వి శ్రీనివాసరావు, ఇతర నాయకులు... మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

దళిత, గిరిజన, మైనార్టీల మీద దాడులపై

న్యాయ విచారణ జరపాలి

మండుటెండలో వి శ్రీనివాసరావు 'పూలే దీక్ష'

రాజన్న రాజ్యం కాదు మోడీ రాజ్యమని విమర్శ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరిగిన దాడులు, అత్యాచారాలపై ఉన్నత స్థాయి న్యాయ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కమిటీ ఇచ్చే సిఫార్సులకు అనుగుణంగా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలపై అత్యాచారాలు, దాడులకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్లో మండుటెండలో మంగళవారం ఆయన దీక్ష చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ దీక్షలో కూర్చున్నారు. సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చేపట్టిన ఈ దీక్షలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యకర్తలు, ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎండలోనే దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. ముందుగా మార్కెట్ సెంటర్‌లోని జ్యోతిబా పూలే విగ్రహానికి వి.శ్రీనివాసరావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ర్యాలీగా దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. అనంతరం జరిగిన సభకు సిపిఎం నగర కార్యదర్శి నళినికాంత్ అధ్యక్షత వహించారు.

ఈ సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నారు. కేవలం సంక్షేమ పథకాలు అమలు చేస్తే సరిపోదని, ప్రజలకు తగిన రక్షణ కూడా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రకుల దురహంకారం పెరిగిపోయిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతమార్పిడిల పేరుతో మైనార్టీలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని తెలిపారు. మనువాద సిద్ధాంతాలు అమలు చేస్తూ గిరిజనులు, మైనార్టీల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కొద్దిమంది పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు సంపద మొత్తం దోచిపెడుతున్నారని

మిగతా 2లో

రహదారుల భద్రతకు చర్యలు

- సిసి కెమెరాలన్నిటినీ వినియోగించాలి
- సిఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రహదారుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న సిసి కెమెరాలన్నిటినీ పూర్తి స్థాయిలో వినియోగించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సిసి కెమెరాల వినియోగానికి సంబంధించి ఒక సమగ్ర కార్యాచరణ నివేదికను అందజేయాలని కోరారు. పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బిశాఖల అధికారులతో రహదారుల భద్రతకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ సమావేశం రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగింది. అజెండా అంశాలను రవాణా, రోడ్లు భవనాలశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సిఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధానంగా రహదారి భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ ఆంక్షల ఉల్లంఘన నియంత్రణలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే కొనుగోలు చేసిన 60 వేల సిసి కెమెరాలను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రూ.90 కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన వివిధ మైనర్ పనుల నిర్వహణకు ఈ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆమోదం తెలిపింది. రూ.21.22 కోట్లతో కొనుగోలుకు ప్రతిపాదించిన స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్లు, బాడీవార్న్ కెమెరాలు, డాష్‌బోర్డు కెమెరాలు, ఆటోమేటెడ్ డ్రైవింగ్ అండ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్లకు వివిధ పరికరాల కొనుగోలుపై చర్చించి ఆమోదించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర ముఖ్య రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్ల నివారణకు రూ.48.50 కోట్ల విలువైన ప్రతిపాదనలను జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థకు పంపేందుకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్త, రవాణాశాఖ అదనపు కమిషనరు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి పనులు బంద్

- బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలే..
- కాంట్రాక్టర్ల సమస్యలపై గవర్నరు జోక్యం చేసుకోవాలి
- ఆర్‌అండ్‌బి కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్ల నిరసన

విజయవాడలోని ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని పనులూ నిలిపేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించారు. తమకు బకాయిపడ్డ రూ.5 వేల కోట్లను తక్షణమే చెల్లించాలని, ఈ విషయంలో రాష్ట్ర గవర్నరు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ బందర్ రోడ్డులోని ఆర్‌అండ్‌బి కార్యాలయం ముందు కాంట్రాక్టర్లు ధర్నా నిర్వహించారు. బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన కాంట్రాక్టర్లు నిరసన తెలిపారు. 'రక్షించండి.. రక్షించండి.. ఆత్మహత్యల నుంచి కాంట్రాక్టర్లను రక్షించండి' అంటూ సీనరేజ్, ఇసుక పాలసీలను రద్దు చేయాలని ప్లకార్డులు పట్టుకుని కాంట్రాక్టర్లు పెద్దఎత్తున నినాదాలు చేశారు. లోపభూయిష్టమైన సిఎఫ్ఎంఎస్ ఫేజ్-2 షెడ్యూల్‌ను సరిచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ఆర్థిక సంవత్సరం మొత్తం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఎప్పుడూ లేదని కాంట్రాక్టరు అజయ్‌కుమార్ అన్నారు. కనీసం మార్చి 31న అయినా బిల్లులు వేస్తారని ఆశించామని, ఈ ప్రభుత్వం తమకు మొండిచెయ్యి చూపిందని ప్రసాద్ అనే కాంట్రాక్టరు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోతే వడ్డీలు పెరిగిపోయి అప్పుల బాధతో ఆత్మహత్యలు తప్ప తమకు మరో మార్గం లేదని, ఈ విషయంలో రాష్ట్ర గవర్నరు జోక్యం చేసుకుని కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల పనులపై రాష్ట్రంలో 280 పరిశ్రమలు ఆధారపడి ఉన్నాయన్నారు. అనంతరం ఇఎన్‌సికి కాంట్రాక్టర్లు వినతిపత్రం అందజేశారు.

రాజస్తాన్‌లో సచిన్ పైలెట్ దీక్ష

జైపూర్ : కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న రాజస్తాన్‌లో సిఎం అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్‌ల మధ్య రచ్చ మరోసారి తెరపైకి వచ్చింది. గత బిజెపి పాలనలో అవినీతికి పాల్పడిన వారిపై గెహ్లాట్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సచిన్ పైలెట్ మంగళవారం ఒక రోజు దీక్ష చేపట్టారు. సొంతపార్టీకి వ్యతిరేకంగా 'షహీద్ స్మారక్ స్థల్'లో ఆయన దీక్షకు దిగారు. సచిన్‌పైలెట్ చర్యను ధిక్కార చర్యగా పేర్కొంటూ సోమవారం రాత్రి కాంగ్రెస్ అధిష్టానం హెచ్చరించినా, ఆయన దీక్ష చేపట్టడం గమనార్హం. వసుంధరా రాజె పాలనలో జరిగిన అవినీతిపై ఆధారాలున్నప్పటికీ.. గెహ్లాట్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదంటూ దుయ్యబట్టారు. ఈ ఆరోపణలను గెహ్లాట్ ప్రభుత్వం తిరస్కరించింది. సచిన్ పైలెట్ దీక్ష పార్టీ ప్రయోజనాలకు విరుద్ధమని, ధిక్కార చర్య అని కాంగ్రెస్ మండిపడింది.

ఐఐటిలను వీడుతున్న బడుగులు

న్యూఢిల్లీ : గత ఐదేళ్ళలో ఒబిసిలు, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన 19వేల మందికి పైగా విద్యార్థులు సెంట్రల్ యూనివర్శిటీలు, ఐఐటిలు, ఐఐఎంల నుండి బయటకు వచ్చేశారు. తమిళనాడుకు చెందిన డిఎంకె సభ్యుడు తిరుచి శివకు ఈ నెల ప్రారంభంలో కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో ఈ విషయం తెలిపారు. 2018, 2023 మధ్య కాలంలో సెంట్రల్ యూనివర్శిటీల నుండి 6,901మంది ఒబిసి విద్యార్థులు, 3596మంది ఎస్‌సి విద్యార్థులు, 3949 మంది ఎస్‌టి విద్యార్థులు డ్రాపవుట్ అయ్యారు. అలాగే, 2544మంది ఒబిసి విద్యార్థులు, 1362 మంది ఎస్‌సి విద్యార్థులు, 538మంది ఎస్‌టి విద్యార్థులు ఐఐటిల నుండి బయటకు వచ్చేశారు. వీరు కాకుండా ఐఐఎంల నుండి 133మంది ఒబిసి విద్యార్థులు, 143మంది ఎస్‌సి విద్యార్థులు, 90మంది ఎస్‌టి విద్యార్థులు తొలగించబడ్డారు.

అట్టడుగు నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల నుండి ఎక్కువ సంఖ్యలో బయటకు వచ్చేయడానికి వివక్ష, కఠినమైన సిలబస్, తీవ్రమైన పోటీ నెలకొనడం ప్రధాన కారణాలుగా వున్నాయి. మాస్టర్స్ చేస్తున్న ఐఐటి బాంబే విద్యార్థి, న్యూస్‌క్లిక్‌తో మాట్లాడుతూ, "కేంపస్‌లోకి ప్రవేశించిన దగ్గర నుండి విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతారు." అని వ్యాఖ్యానించారు. "నా వంటి అట్టడుగు నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థికి ఇది మరింత కష్టంగా

వివక్ష, ఒత్తిడే కారణం !

వుంటుంది. నన్ను నేను నిరూపించుకోవడానికి, ఈ యూనివర్శిటీలో నేను వుండగలనని రుజువు చేయడానికి టీచర్లు, సహచర విద్యార్థుల నుండి పరోక్షంగా నిరంతరగా ఒత్తిడి వుంటునే వుంటుంది." అని విద్యార్థి తెలిపారు.

విద్యార్థుల మధ్య సున్నితత్వం కొరవడడం మరో పెద్ద సమస్యగా వుంది. అట్టడుగు కమ్యూనిటీలకు చెందిన విద్యార్థుల పట్ల జనరల్ కేటగిరీకి చెందిన విద్యార్థులను చైతన్యవంతులను చేయడంపై కాలేజీ యాజమాన్యం పెద్దగా దృష్టి పెట్టడం లేదు. కాలేజీ అడ్మినిస్ట్రేషన్ ఈ విషయాన్ని మరింత తీవ్రంగా తీసుకున్నట్లైతే పరిస్థితి ఇంత అధ్వాన్నంగా తయారవదు." అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఆ విద్యార్థి పేర్కొన్నారు.

కాగా, ఫీజు తగ్గింపు, మరిన్ని సంస్థల ఏర్పాటు, నిరుపేద ఆర్థిక నేపథ్యం వున్న విద్యార్థులకు సాయపడేందుకు జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌లకు ప్రాధాన్యతనివ్వడం వంటి అనేక చర్యలను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి సర్కార్ డిఎంకె సభ్యుడికి ఇచ్చిన సమాధానంలో వివరించారు. ఆత్మహత్యలు చేసుకుని అట్టడుగు కమ్యూనిటీలకు చెందిన విద్యార్థులు మరణించడం మరో తీవ్రమైన అంశంగా వుంది. ఐఐటి మద్రాసుకు చెందిన పిహెచ్‌డి విద్యార్థి మార్చి 31న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నెలన్నర రోజుల్లో ఇది మూడో సంఘటన. ఐఐటి బాంబేకి చెందిన దళిత విద్యార్థి దర్శన్ సోలంకి ఫిబ్రవరి 12న ఆత్మహత్య చేసుకున్నాడు. కేంపస్‌లో కుల వివక్షే ఇందుకు కారణంగా కనిపిస్తోంది.

తమిళనాడుకు చెందిన మరో ఎంపి, ఎండిఎంకె సభ్యుడు వైకో గత నెల్లో మాట్లాడుతూ, ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్ష కేసుల గురించి కేంద్రాన్ని ప్రశ్నించారు. గత ఐదేళ్ళలో ఐఐటిల్లో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థుల్లో కుల వివక్ష లేదని మంత్రి చెప్పారు. ఇతర సెంట్రల్ వర్శిటీల్లో వివక్ష గురించి ప్రశ్నించగా, ఆవర్శిటీలకు సంబంధించి, కుల వివక్ష డేటాను నిర్వహించడం లేదని చెప్పారు. ఐఐటిల్లో 2018లో ఇద్దరు ఎస్‌సి విద్యార్థులు, 2019లో ఒకరు, 2022లో ఒక ఎస్‌సి విద్యార్థి, ఒక ఎస్‌టి విద్యార్థి, 2023లో ఇద్దరు ఎస్‌సి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి తెలిపారు. సెంట్రల్ యూనివర్శిటీలకు సంబంధించి చూసినట్లైతే, 2017లో నలుగురు ఎస్‌సి విద్యార్థులు, 2018లో ఇద్దరు ఎస్‌సి విద్యార్థులు,

మిగతా 2లో

అవుట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు 5 ప్రత్యేక సాధారణ సెలవులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెగ్యులర్ మహిళా ఉద్యోగులకు కల్పిస్తున్నట్లుగానే అవుట్‌సోర్సింగ్/ కాంట్రాక్టు మహిళా ఉద్యోగులకు ఏడాదిలో 5 ప్రత్యేక సాధారణ సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిఓ ఎంఎస్ నెంబరు 39ని మంగళవారం విడుదల చేసింది. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఏడాదికి 15 రోజులు సాధారణ సెలవులు (క్యాజువల్ లీవ్స్) ప్రభుత్వం ఇస్తుండగా, తాజాగా తీసుకున్న నిర్ణయంతో మహిళా ఉద్యోగులకు అదనంగా 5 రోజుల సెలవులు మంజూరవుతాయి.

ఒక్కరోజే రూ. 5.16 కోట్లు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో వేసవి నేపథ్యంలో భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. సోమవారం ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ.5.16 కోట్లు వచ్చినట్లుగా టిటిడి పేర్కొంది. తాజాగా అందిన సమాచారం మేరకు టికెట్లు ఉండేవారికి త్వరగానే దర్శనం అవుతోంది. అయితే ఎటువంటి టోకెన్లు లేనివారికి మాత్రం 20 గంటల సమయం పడుతోంది. ప్రస్తుతం ఐదు కంపార్టుమెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. ఈ ఒక్కరోజు వెంకటేశ్వర స్వామిని మొత్తం 69,781 మంది యాత్రికులు సందర్శించుకున్నారు. ఇందులో 27,552 మంది తలనీలాలు ఇచ్చారు.

ఒకే ప్రశ్నాపత్రంలో 2 సబ్జెక్టులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పదో తరగతి పరీక్షల్లో ఒకే ప్రశ్నాపత్రంలో ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ప్రశ్నలు ముద్రించారని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానందరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ప్రశ్నాపత్రంలో భాగంగా పార్టు-ఎలో ఫిజికల్ సైన్స్ ప్రశ్నలకు క్రమసంఖ్య ఒకటి నుండి 16 వరకూ, పార్ట్-బిలో బయోలాజికల్ సైన్స్ ప్రశ్నలు 17 నుంచి 33 వరకూ ముద్రించినట్లు తెలిపారు. జవాబులు రాయడానికి విడివిడిగా ఒఎంఆర్‌లు ఉన్న రెండు 12 పేజీల జవాబుపత్రాలు ఒకేసారి అందిస్తారని పేర్కొన్నారు. ఒఎంఆర్‌లపై ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ అని ముద్రించి ఉంటాయని వివరించారు. విద్యార్థులు రెండు సబ్జెక్టులకు సమాధానాలు రాసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫిజికల్ సైన్స్ జవాబు పత్రంలో ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ జవాబు పత్రంలో బయోలాజికల్ సైన్స్ సమాధానాలను మాత్రమే రాయాలని వివరించారు. ఇన్విజిలేటర్లు పరీక్ష ప్రారంభానికి ముందే గదిలో పదో తరగతి విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కల్పించి కేటాయించిన జవాబు పత్రంలోనే సమాధానాలు రాసేలా జాగ్రత్త పడాలని సూచించారు.

బ్రిటన్‌లో జూనియర్ డాక్టర్ల సమ్మె

- ఆసుపత్రుల వద్ద వేలాదిమంది పికెటింగ్

లోపలి పేజీలో..

ఇబిసి నేస్తం ద్వారా 4,39,068 మందికి లబ్ధి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతోపాటు ఇతర ఒసి సామాజిక తరగతులకు చెందిన 4,39,068 మంది లబ్ధిదారుల అకౌంట్లలో బుధవారం రూ.658.60 కోట్లు జమకానున్నాయి. వైఎస్ఆర్ ఇబిసి నేస్తం ద్వారా 45 నుంచి 60 ఏళ్లలోపు వయసున్న ఇబిసి మహిళలకు ఏటా రూ.15 వేలు వంతున మూడేళ్లపాటు ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 12న ప్రకాశం జిల్లా మార్కాపురంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల అకౌంట్లలో నగదును జమ చేయనున్నారు. వివిధ పథకాల ద్వారా 46 నెలల్లో వైసిపి ప్రభుత్వం రూ.2,25,991.94 కోట్లు (డిబిటి, నాన్ డిబిటి) ద్వారా లబ్ధి చేకూర్చింది.

గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరుగా భావన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాలశాఖ అడిషనల్ డైరెక్టరుగా కొనసాగుతున్న 2019 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి భావనకు డైరెక్టరుగా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం మంగళవారం జిఒ ఆర్‌టి నెంబరు 667ను విడుదల చేసింది. ఈ మేరకు సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరు షణ్మోహన్ ఇటీవల బదిలీపై చిత్తూరు జిల్లా కలెక్టరుగా వెళ్లారు. దీంతో ఆ బాధ్యతలను అడిషనల్ డైరెక్టరు భావనకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆమె డైరెక్టరుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. భావన అంతకముందు కృష్ణా జిల్లా అసిస్టెంట్ కలెక్టరుగా, విజయనగరం జిల్లా పార్వతీపురం డివిజన్ సబ్‌కలెక్టరుగా పనిచేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

టిడిపి కేంద్ర కార్యాలయానికి సిఐడి అధికారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం పార్టీ అనుబంధ పత్రిక చైతన్య రథంలో వస్తున్న వార్తా కథనాలపై విచారణ జరిపేందుకు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయానికి సిఐడి అధికారులు మంగళవారం వెళ్లారు. టిడిపి జనరల్ సెక్రటరీ పేరిట నోటీసులు అందజేశారు. చైతన్య రథంలో వస్తున్న వార్తా కథనాలపై రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు సిఐడి అధికారులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. చైతన్య రథం పత్రిక ఎడిటర్ ఎవరు? నిర్వహణ బాధ్యతలు ఎవరు చూస్తున్నారు అని సిఐడి అధికారులు గుప్పించినట్లు తెలిసింది. జనరల్ సెక్రటరీ పేరుతో వున్న నోటీసును అక్కడున్న టిడిపికి చెందిన లీగల్ సెల్ న్యాయవాదికి అందజేశారు. బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై చైతన్య రథం పత్రిక తప్పుడు కథనాలు ప్రచురించడంతోపాటు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తులపైనా తప్పుడు రాతలు రాసిందని మంత్రి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

నేడు 4 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనాల ప్రకారం.. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో బుధవారం తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. మరో 126 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. వడగాలుల ప్రభావంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే అవకాశముందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న మండలాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం, కాకినాడ జిల్లా కోటనందూరు, అనకాపల్లి జిల్లా గొలుగొండ, నాతవరం మండలాలు ఉన్నాయి. వడగాలులు వీచే అవకాశమున్న మండలాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 9, అనకాపల్లిలో 14, తూర్పుగోదావరి జిల్లాలో 16, ఏలూరులో 5, గుంటూరులో 6, కాకినాడలో 12, కోనసీమలో 1, కృష్ణాలో 6, ఎన్‌టిఆర్ జిల్లాలో 14, పల్నాడులో 1, మన్యం జిల్లాలో 11, శ్రీకాకుళంలో 7, విశాఖలో 3, విజయనగరంలో 18, వైఎస్ఆర్ కడపలోని 3 మండలాలు ఉన్నాయి.

అణగారిన వర్గాల కోసం

జీవితాన్ని ధారపోసిన మహనీయుడు ఫూలే

- సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అణగారిన వర్గాల కోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి సిఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు. చదువుతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు. ఆయన మార్గంలోనే మా పయనం' అంటూ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిఎం జగన్ ట్వీట్ చేశారు. నివాళులర్పించిన వారిలో మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, గుడివాడ అమర్‌నాథ్, జోగి రమేష్, విడదల రజిని, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కేంద్ర కార్యాలయంలో..

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడారు. జ్యోతిరావు పూలే ఆదర్శాలు మనందరికీ ఆచరణీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిలు మార్గాని భరత్, నందిగం సురేష్, ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జంగా కృష్ణమూర్తి, లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా కిడ్నీ మార్పిడి?

- అప్పు తీర్చడానికి అమ్మిన బాధితుడు!

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

తన నుంచి కిడ్నీ తీసుకున్నా ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదని, తన కిడ్నీని అనుమతి లేకుండానే వేరే వారికి అమర్చారని బాధితుడు వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఓ టివి ఛానల్‌కు ఆయన చెప్పిన వివరాల ప్రకారం... విజయవాడ నగరంలోని సత్యనారాయణపురం బిఆర్‌టిఎస్ రోడ్డులోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో డబ్బులకు కిడ్నీ అమ్మి తన అప్పులు తీర్చి వేయాలని వెంకటేశ్వరరావు అనుకున్నాడు. ఇందుకోసం ఆ ఆస్పత్రి నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తొలుత రూ.30 లక్షలు ఇస్తామని ఆస్పత్రి యాజమాన్యం చెప్పింది. అయితే, కిడ్నీ తీసుకున్న తర్వాత రూ.13 లక్షలే ఇచ్చిందని, దీనిపై అడిగితే ఆస్పత్రి యాజమాన్యం బెదిరిస్తోందని వాపోయడు. కిడ్నీ తీసుకోవడానికి, దానిని వేరే వారికి అమర్చడానికి అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉందన్నారు. అయితే, ఆస్పత్రి యాజమాన్యం వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులూ తీసుకోలేదని బాధితుడు ఆరోపించాడు.

కిడ్నీని తీసివేయడంతో తనకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. కాగా, దీనిపై తనకు ఎలాంటి ఫిర్యాదూ అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

కుల రహిత సమాజమే ఫూలేకి నిజమైన నివాళి

- 196వ జయంతిలో వక్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్య ద్వారా కులరహిత సమాజాన్ని నిర్మించాలనే పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి విజయవాడ బాలోత్సవ భవన్లో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పి మురళీకృష్ణ, వై నరసింహారావు, నేతాజీ తదితరులు మాట్లాడారు. విద్య సామాజిక హక్కులు అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అందాలన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక మంది నాయకులు పోరాడారని తెలిపారు. నేటికీ కులదురహంకార దాడులు, హత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అంటరానితనం, అసమానతలు తొలగిపోవాలని, కులరహిత సమాజాన్ని ఏర్పరచాలని అన్నారు. భార్య సావిత్రికి విద్య నేర్పి దళిత, గిరిజన, వెనుకబడిన జాతులకు ప్రత్యేకంగా స్కూళ్లు ఏర్పాటు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నటరాజు, విజ్ఞాన కేంద్రం బాధ్యులు తులసీరావు, ప్రజా సంఘాల బాధ్యులు జె జయరాం, వై నరసింహారావు, కారుసాల శ్రీనివాసరావు, రాజు, రామరాజు, పవన్, మాదాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన..

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలోని కెబి భవన్లో జ్యోతిరావు పూలే జయంతిని సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, వి శివనాగరాణి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, నాయకులు వై కేశవరావు, సూర్యనారాయణ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అత్తిలిలో రైళ్లు ఆపండి : రైల్వే మంత్రి కారుమూరి వినతి

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

తణుకు నియోజకవర్గంలోని అత్తిలిలో ఆరు రైళ్లు ఆపాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో నాగేశ్వరరావు భేటీ అయ్యారు. విశాఖ, పూరి, శేషాద్రి, బిలాస్‌పూర్, సర్కార్, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లను అత్తిలి స్టేషన్‌లో ఆపడం వల్ల తమ ప్రాంత ప్రజలకు ఉపయోగంతోపాటు టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. అత్తిలి నుంచి ఆర్‌టిసి బస్సులు సుదూర ప్రాంతాలకు తక్కువ సంఖ్యలో ఉన్నాయన్నారు. విశాఖపట్నం, చెన్నై, ముంబయి, తిరుపతి, బెంగళూరు తదితర ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే రైలు సౌకర్యం ఉండాలని మంత్రి వివరించారు. కొత్తగా జూన్ నుంచి టైమ్ టేబుల్ రూపొందిస్తున్నామని, విజ్ఞప్తి మేరకు ఆరు రైళ్లకు అత్తిలిలో హాల్టింగ్‌కు అవకాశం కల్పిస్తామని అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు.

లోకేష్‌కు అనంత పోలీసుల నోటీసులు

- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని నిర్దేశం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు (అనంతపురం జిల్లా)

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర మంగళవారం అనంతపురం జిల్లా తాడిపత్రికి చేరుకుంది. ఈ నేపథ్యంలో లోకేష్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పాదయాత్రలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని నోటీసుల్లో పేర్కొన్నారు. లోకేష్‌కు నోటీసులు అందజేసేందుకు తాడిపత్రి డిఎస్‌పి చైతన్య వెళ్లగా నోటీసులు తీసుకోడానికి ఆయన నిరాకరించారు. గత 67 రోజులుగా పాదయాత్ర చేస్తున్నా.. ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. దీంతో సింగన్నగుట్టపల్లి వద్ద పాదయాత్ర నిర్వాహక బృందం సభ్యులకు లోకేష్ పేరున పోలీసులు నోటీసులు అందించారు.

సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం : లోకేష్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తోందని నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 67వ రోజు పెద్దపప్పూరు మండల పరిధిలోని సింగన్నగుట్టపల్లి గ్రామం నుంచి మొదలై చాగల్లు, తబ్జులు, పెద్దపప్పూరు, చిన్నపప్పూరు, గార్లదిన్నె, పసులూరు గ్రామాల మీదుగా పసులూరుకు చేరుకుంది. చాగల్లు వద్ద భూ నిర్వాసితులు, బెస్త సామాజిక తరగతితో ఆయన సమావేశం అయ్యారు. పెద్దపప్పూరులో దూదేకులు, బుడుగ జంగాలు, చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో లోకేష్ మాట్లాడారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తు మనదేనని చెప్పారు. పాదయాత్రలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జెసి.ప్రభాకర్‌రెడ్డి, జెసి.అస్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, టిడిపి నాయకులు రామకష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, లోక్‌నాథ్, రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యాత్ర సందర్భంగా టిడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్ రెడ్డి ఓపెన్ టాప్ జీపుపై ఎక్కి డ్యాన్స్ చేశారు.

యువగళం పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్

న్యాయ విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

దుయ్యబట్టారు. మోడీ పరిపాలనపై అన్ని సామాజిక తరగతులూ అసంతృప్తితో ఉన్నాయని, కొద్దిమందికి మాత్రమే రాజ్యాధికార ఫలాలు అందుతున్నాయని తెలిపారు. కేంద్రంలో మోడీ పాలనకు అంతం పలకాల్సిన అవసరం ఉందని తెలిపారు. మోడీకి భజన చేయడం తప్ప, జగన్మోహన్‌రెడ్డికి దేశంలో జరుగుతున్న అరాచకాలు కనిపించవా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని తీసుకొస్తామని అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం మోడీ రాజ్యాన్ని యథాతథంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. అల్లూరి జిల్లా వాకపల్లిలో గిరిజన మహిళలపై జరిగిన అత్యాచార ఘటనలపై ముఖ్యమంత్రి మౌనం వహిస్తున్నారని విమర్శించారు. తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో జైలు నుంచి విడుదలైన ఎమ్మెల్సీ అనంతబాబుకు ఘనంగా స్వాగతం పలకడం ఏమిటని ప్రశ్నించారు. నెల్లూరు దగదర్తి, కాకినాడ జిల్లా తొండంగిలో దళితులపై జరిగిన దాడుల్లో ప్రభుత్వం పెత్తందార్ల కొమ్ముకాసిందని, డాక్టర్ అచ్చెన్నను హత్య చేసిన నిందితులను కాపాడుతోందని విమర్శించారు. చిలకలూరిపేట మండలం ఎడవల్లిలో దళితుల భూముల్లోని గ్రానైట్ నిక్షేపాలను కాజేసేందుకు కడప ఎంపి అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తన తమ్ముడు అవినాష్ రెడ్డి కోసం పలుమార్లు ప్రధాన మంత్రిని కలిసిన సిఎం జగన్... రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై జరిగిన దాడుల ఘటనలకు సంబంధించి చర్యల కోసం ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. దళితులపై దాడి చేసిన వారికి ఈ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇండియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను బిజెపి యథాతథంగా అమలు చేస్తోందని విమర్శించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో దళితులు, గిరిజనులు, మైనార్టీల సంఘాలతో పాటు వామపక్షాలు కూడా కలిసి పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో 23 శాతం ఖర్చు చేయాల్సి ఉండగా, 12 శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకాలు చేస్తోన్న పాలకులు గిరిజన ప్రాంత పంచాయతీల నుంచి ఎటువంటి అనుమతీ తీసుకోవడం లేదన్నారు. 56 మందికి బిసి కార్పొరేషన్ చైర్మను పదవులు ఇచ్చినా వారికి కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా లేదని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జగన్ కృషి చేయడం లేదన్నారు. టిడిపి నాయకులు కంచర్ల శివరామయ్య మాట్లాడుతూ విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్, పాణ్యంలో ముస్లిం కుటుంబ సభ్యులు ఆత్మహత్యలను ఉదాహరించారు. సిపిఐ నాయకులు మాల్యాద్రి మాట్లాడుతూ దళితుడిని చంపి శవాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుపై ఎటువంటి చర్యలూ తీసుకున్నారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎఐటియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి మజ్జిగ ఇచ్చి శ్రీనివాసరావుతో దీక్ష విరమింపజేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వి.నరసింహారావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపోరు నాయకులు పి.కోటేశ్వరరావు, పోస్టల్ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు హనుమంతరెడ్డి, కెవిపిఎస్ నాయకులు జి.మరియదాస్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఫూలేకి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాసరావు

జీవోలు.. లెక్కలు ఎలా?

- పిఎజి హుకుంపై ఆర్థికశాఖ ఆందోళన
- అటు గవర్నరు, ఇటు పిఎజిలతో శిరోభారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అటు గవర్నరు పేషీ నుంచి ఇటు ప్రధాన అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి వరుసగా వస్తున్న హుకుంలతో ఆర్థికశాఖ ఇదివరకెన్నడూ లేనివిధంగా తీవ్ర ఒత్తిళ్లు ఎదుర్కొంటుంది. వీటికి ఆ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధానంగా ఆర్థిక రంగానికి సంబంధించిన బడ్జెట్ రిలీజ్ ఆర్డర్లకు సంబంభించిన ఉత్తర్వుల వివరాలు, భారీ వ్యయంతో చేసే పబ్లిక్ వర్క్స్ వాటిపై అమలుచేస్తున్న రికార్డుల నిర్వహణ వివరాలు కోరడం ఇవన్నీ రాష్ట్ర వ్యవహారాల్లో కేంద్ర మితిమీరిన జోక్యం చేసుకోవడమేనని అధికారులు కొందరు వ్యాఖ్యానించారు. ఇవి కాకుండా ఆర్థిక వ్యవహారాల్లో కీలకమైన అప్పులు, వివిధ సంస్థలకు ఇస్తున్న గ్యారంటీలు, చెల్లిస్తున్న వడ్డీ తదితర అంశాలకు సంబంధించిన వివరాలు కోరుతున్నారని అన్నారు. ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల ద్వారా జరుగుతున్న వ్యయం, స్థానిక సంస్థల ఆదాయ వనరులు కూడా చెప్పాలని, సిఎఫ్‌ఎంఎస్‌లోని అన్ని ఉత్తర్వులు, వివరాలు పిఎజి చేతికి వెళ్తే కేంద్ర.. రాష్ట్రానికి వున్న ఈపాటి వనరులు కూడా దక్కకుండా చేసే ప్రమాదముందని ఆర్థికశాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్న చంద్రబాబు

వైసిపి హయాంలో మైనార్టీలపై దాడులు

- ఇఫ్తార్ విందులో చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హైదరాబాద్‌లో మత సామరస్యాన్ని కాపాడిన పార్టీ తెలుగుదేశం అని, ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మంగళగిరి టిడిపి ఆధ్వర్యాన సికె కన్వెన్షన్ హాల్‌లో ముస్లిములకు ఇఫ్తార్ విందును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి చంద్రబాబు రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసం అంటే క్రమశిక్షణ, సేవ, ఖురాన్ ఆవిర్భవించిన నెలకు గుర్తుగా రంజాన్ పండగ చేసుకుంటామని, తాను 40 ఏళ్లుగా రంజాన్ పండగలో భాగస్వామిని అవుతున్నానని పేర్కొన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. మైనార్టీల్లోని పేదలను ఆదుకునేందుకు 1985లోనే ఎన్‌టిఆర్ మైనార్టీ కార్పొరేషన్ తీసుకొచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తానని మాట తప్పిందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ముస్లిములందరూ అల్లాను ప్రార్థించాలన్నారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, నాయకులు షరీఫ్, చాంద్‌బాషా, నాగుల్ మీరా, జలీల్‌ఖాన్, బోండా ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగంలో నూతనోత్తేజం

- 50 ప్రాంతాల్లో విడిది భవనాలు
- మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పర్యాటక, ఆతిథ్య రంగం నూతనోత్తేజంతో ముందుకు సాగుతోందని ఆ శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. విజయవాడలోని బరంపార్కులో అధికారులతో సమీక్ష అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పర్యాటక, ఆతిథ్య రంగానికి సంబంధించి రూ.21,941 కోట్ల మేర 123 ఎంఒయులు కుదుర్చుకున్నట్లు తెలిపారు. దీనివల్ల 41,412 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంఒయుల్లో ఇప్పటికే 40 డిపిఆర్‌లు సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఏడాది ఎపిటిడిసి రికార్డు స్థాయిలో రూ.163.24 కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 10.82 శాతం ఎక్కువ టర్నోవర్ వచ్చిందన్నారు. కాగా ఒబెరాయ్ గ్రూప్ ద్వారా పిపిపిలో విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, హార్సిలీహిల్స్, గండికోటలో రూ.1,350 కోట్ల అంచనా వ్యయంతో సెవెన్‌స్టార్ హోటళ్లను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు 50 ప్రాంతాల్లో పర్యాటక విడిది భవనాలు నిర్మిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రజత్ భార్గవ, పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ ఎమ్‌డి కన్నబాబు, ఇడి మల్‌రెడ్డి బలరామ్‌రెడ్డి, క్రీడా ప్రాధికారిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హర్షవర్ధన్, యువజన సర్వీసుల శాఖ కమిషనరు శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్ల నుంచి దళిత, మైనార్టీలపై హత్యాకాండ

- చలో విజయవాడలో కె రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దళితులు, మైనార్టీలపై దాడులను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన చలో విజయవాడ ఉద్రిక్తతకు దారితీసింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం దగ్గర మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఐ దళిత, మైనార్టీ, ప్రజా సంఘాల నేతలు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం చలో విజయవాడకు పూలే విగ్రహం దగ్గర నుంచి శాంతియుతంగా ప్రదర్శనతో బయల్దేరగా, పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టులు చేశారు. రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, జల్లి విల్సన్, సుబ్బారావు, బుట్టి రాయప్ప, నక్కి లెనిన్‌బాబు, రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు ఎం రామకృష్ణ, ఎపి మైనార్టీ పరిరక్షణ సమితి కన్వీనరు ఫారూక్ షుబ్లీ తదితరులను పోలీసులు అరెస్టు చేసి గవర్నరుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకముందు తాడేపల్లిలో రామకృష్ణ నివాసం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాలుగేళ్ల నుంచి దళిత, మైనార్టీలపై జరుగుతున్న హత్యాకాండలపై ఈ నిరసనలు చేపట్టామన్నారు. సిఎం జగన్ సొంత జిల్లా అయిన కడపలో జిల్లా స్థాయి అధికారి డాక్టర్ అచ్చెన్నను హత్య చేస్తే, బాధిత కుటుంబ సభ్యులను కనీసం ఫోన్లో కూడా పరామర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం మానవతా విలువలను మరిచిపోయారన్నారు. అనంతబాబుపై ఎలాంటి చర్యలకూ ఉపక్రమించలేదని అన్నారు. దళిత, మైనార్టీలపై దాడులను నిరసిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని ప్రత్యక్ష ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఫారూక్ షుబ్లీ, పి బాలకోటయ్య, సభ్యులు జి ఈశ్వరయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై జగన్ సమాధానం చెప్పాలి : గిడుగు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోందని, సుమారు 35 వేల ఎకరాల్లో విస్తరించిన విశాఖ ఉక్కును రక్షించుకునే బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మళ్లీ తీసుకొస్తుందన్నారు. త్వరలో రాహుల్ గాంధీ విశాఖలో పర్యటిస్తారని గిడుగు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుపై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటిలను వీడుతున్న బడుగులు

(మొదటి పేజీ తరువాయి)

2021లో ఒక ఎస్‌సి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు.

అట్టడుగు నేపథ్యాలకు చెందిన విద్యార్థుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రేటు చూసి ఐఐటి పిహెచ్‌డి విద్యార్థి మహేష్ 2014లో సపోర్ట్ గ్రూపును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కేంపస్‌లో ఈ విద్యార్థుల పరిస్థితులను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను సంస్థ అడ్మినిస్ట్రేషన్‌కు సపోర్ట్ గ్రూప్ సూచించినట్లు మహేష్ తెలిపారు. కానీ ఇంతవరకు ఒక్క సూచన కూడా అమలు చేయలేదన్నారు. తమకు ఎదురైన అనుభవాల కారణంగా విద్యార్థులు కూడా కేంపస్‌లోని ఎస్‌సి, ఎస్‌టి సెల్‌ను ఆశ్రయించడం లేదన్నారు. కుల సంబంధ వ్యాఖ్యలకు సంబంధించి 50శాతం కేసుల్లో వారేదో జోక్‌గా అన్నట్లు అంటారు కానీ అవి తమపై చూపించే ప్రభావాన్ని అర్థం చేసుకోరని బాధిత విద్యార్థులు వాపోతున్నారు.

ప్రజాసంఘాల నేతలకు ముందస్తు నోటీసులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్ (ప్రకాశం జిల్లా)

రెండో విడత ఇబిసి నేస్తం పథకాన్ని ప్రారంభించేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురానికి రానున్న నేపథ్యంలో ప్రజాసంఘాల నేతలకు పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చారు. సిఎం పర్యటనకు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలకు మీరు బాధ్యత వహించాల్సి ఉంటుందని మొత్తం పదిమంది నాయకులకు నోటీసు జారీ చేశారు. ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వినకుండా ఉండేందుకే ప్రజాసంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు ఇచ్చారని సిపిఎం నాయకులు డి.సోమయ్య, బాలనాగయ్య ఒక ప్రకటనలో విమర్శించారు.

రూ.1.15 కోట్లు మాయం

- మెప్మా సిబ్బంది, బ్యాంకర్లతో కుమ్మక్కు

ప్రజాశక్తి-రేపల్లె (బాపట్ల జిల్లా)

రుణమాఫీ వస్తుందని డ్వాక్రా సభ్యులను నమ్మించి, వారితో సంతకాలు చేయించుకుని పట్టణ రిసోర్స్ పర్సన్ (ఆర్‌పిలు) సుమారు రూ.1.15 కోట్ల రుణాలు కాజేశారు. వీరికి బ్యాంకు అధికారులూ సహాయ, సహకారాలు అందించారు. తీసుకున్న రుణాలు చెల్లించకపోవడంతో డ్వాక్రా సభ్యులకు నోటీసులు అందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ఇద్దరు ఆర్‌పిలు, మరో మహిళ సహకారంతో 2019 ఏప్రిల్ 11కు ముందు రుణాలు తీసుకుని రుణమాఫీ రాని డ్వాక్రా గ్రూపులను టార్గెట్ చేసుకుని.. మీకు రుణమాఫీ వస్తుందని డ్వాక్రా సభ్యులను నమ్మించి, వారితో సంతకాలు చేయించుకున్నారు. మీకు ఒక్కొక్కరికి రూ.ఐదు వేల చొప్పున డబ్బులు వస్తాయని, మళ్లీ కట్టాల్సిన అవసరం లేని రుణాలిప్పిస్తామని మరికొంత మంది నిరక్షరాస్యులను నమ్మించారు. రేపల్లెలోని జిడిసిసి (గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్), కెనరా బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై 11 గ్రూప్‌లకు కలిపి సుమారు రూ.1.15 కోట్లు రుణాలు తీసుకున్నారు. రుణాలు చెల్లించకపోవటంతో తర్వాత వచ్చిన బ్యాంక్ అధికారులు ఆర్‌పిలకు ఫోన్ చేశారు. వారు స్పందించకపోవటంతో గ్రూపు సభ్యులకు నోటీసులు పంపారు. దీంతో అక్రమాలు వెలుగుచూశాయి. మెప్మా సిఎంఎంను వివరణ కోరగా..ఆర్‌పిలు అక్రమాలకు పాల్పడిన ఘటన వాస్తవమే అన్నారు. ఇప్పటికే ఇద్దరు ఆర్‌పిలను విధులకు దూరంగా ఉంచామన్నారు. ఆర్‌పిలు అక్రమంగా రుణాలు పొందిన మాట వాస్తవమేనని జిడిసిసి మేనేజర్ వెంకటరమణ తెలిపారు.

అదానీకి ఆరు వేల ఎకరాలు హారతి

- భావనపాడు పోర్టు పేరుతో అప్పగింత
- రూ.నాలుగు వేల కోట్లతో పోర్టుకు శంకుస్థాపన చేస్తారా?
- బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్‌ను పట్టించుకోరా?
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తులసీదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

భావనపాడు పోర్టు పేరుతో ఆరు వేల ఎకరాలను అదానీకి హారతి ఇచ్చేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ అన్నారు. శ్రీకాకుళంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ సంపదను అదానీకి కట్టబెట్టడంలో మోదీతో జగన్ పోటీ పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే కృష్ణపట్నం, గంగవరం పోర్టులతోపాటు గిరిజన ప్రాంతాల్లో సైతం హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో పెద్దఎత్తున భూములు అప్పగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. భావనపాడుకు భూముల సేకరణ విషయంలో ప్రభుత్వం ఒకటి చేస్తూ ప్రజలకు మరొకటి చెప్తోందని, వాస్తవాలు మరోలా ఉన్నాయని తెలిపారు. పోర్టు నిర్మాణంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిన తర్వాత భూసేకరణ పరిమితి తగ్గించుకుని 580 ఎకరాలకే మాత్రమే పరిమితమవుతాయమని ఈ ఏడాది జనవరిలో ప్రజలను నమ్మబలికిందన్నారు. శాసనసభకు గత నెలలో సమర్పించిన సోషియో ఎకానమీ సర్వే నివేదికలోని 185వ పేజీలో 1010 ఎకరాలు కేటాయించామని పేర్కొందని గుర్తు చేశారు. అధికారులతో ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తోందన్నారు. రెండో దశ కోసం మరో 400 ఎకరాలను తీసుకుంటామని అధికారులు చెప్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అదానీకి అప్పగించనున్న ఆరు వేల ఎకరాలకు సంబంధించిన వివరాలు ప్రభుత్వంతో పాటు తమ దగ్గర కూడా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉప్పు భూములు 2200 ఎకరాలు, ఈస్ట్‌కోస్ట్ సాల్ట్స్, ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ పేరుతో ఉన్న రెండు వేల ఎకరాలు, సిఆర్‌జెడ్ భూములు 750 ఎకరాలు ఇలా మొత్తం కలిపి ఆరు వేల ఎకరాలకు పైగా కట్టబెట్టేందుకు సిద్ధమవుతోందని తెలిపారు. వర్షాకాలంలో సముద్రంలోకి నీటిని పంపే తంపర భూములను అప్పగిస్తే ఆరు మండలాల్లోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తంపర భూముల వల్లే ఎన్‌జిటి సోంపేట థర్మల్ విద్యుత్కేంద్రాన్ని రద్దు చేసిందని, ఇప్పుడు అవే తంపర భూములను ప్రభుత్వం అదానీకి కట్టబెడుతోందని అన్నారు. రూ.నాలుగు వేల కోట్లు ఖర్చయ్యే పోర్టుకు శంకుస్థాపన చేస్తారా? కేవలం రూ.400 కోట్లు ఖర్చయ్యే బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్‌ను ఎందుకు పట్టించుకోరని ప్రశ్నించారు. ప్రభుత్వం అదానీ కోసం ఉందో, మత్స్యకారుల కోసం ఉందో మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పాలన్నారు. పర్యావరణానికి, రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నా, ప్రభుత్వం అదానీకి భూ పందేరం చేయడంపై టిడిపి వైఖరేమిటో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పాలని, ప్రజలు, మత్స్యకారుల చిరకాల వాంఛగా ఉన్న భావనపాడు హార్బర్‌ను నిర్మించాలని, బుడగట్లపాలెంలో హార్బర్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం 'పేలిపోతున్న అదానీ బుడగ' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. మోడీ దుర్విధానాలు, అదానీ, ఇతర కార్పొరేట్లకు దేశ సంపద కట్టబెట్టడం, బిజెపి మతతత్వంపై సిపిఎం, సిపిఐ కలిసి ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకు రాజకీయ ప్రచారం చేపట్టనున్నామని వెల్లడించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కష్ణమూర్తి పాల్గొన్నారు.

తెలుగు, సంస్కృత అకాడమీ పేరుతో వెబ్‌సైట్స్

- మాతృభాష నేర్చుకునేందుకు ఆడియో, వీడియోలు
- తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి

ప్రజాశక్తి - తిరుపతి అర్బన్

తెలుగు, సంస్కృత అకాడమీ పేరుతో వెబ్‌సైట్స్ అందుబాటులోకి తీసుకురానున్నామని ఎపి తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి చెప్పారు. పుస్తకాలను ముద్రించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తెలుగు భాష నేర్చుకునేందుకు ఆడియో, వీడియోలు తయారు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి తుమ్మలగుంటలోని ఎస్‌వి గోశాల ఆవరణంలో ఉన్న తెలుగు, సంస్కృత అకాడమీ ప్రాంతీయ కేంద్రంలో మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగు అకాడమీ స్థాపించిన తరువాత పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం జనరల్ స్టడీస్, సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకాలను ముద్రించామని, వీటితో పాటు ఎపి, ఇండియన్ ఎకానమీ పుస్తకాలు త్వరలో ముద్రిస్తామని తెలిపారు. బిఇడి సెమ్-1, సెమ్-3 కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారితో ఒప్పందం కుదుర్చుకొని త్వరలో డిగ్రీ పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తెలుగు మాత భాష కాని వారు, తెలుగు రాని వారి కోసం లెర్న్ తెలుగు పుస్తకాలు ఆడియో, వీడియో సిడిలు రూపొందించే దిశగా అకాడమీ కృషి చేస్తోందని తెలిపారు. కొంత మంది సైబర్ నేరస్తులు తెలుగు, సాంస్కృతిక అకాడమీ పేరు మీద నకిలీ వెబ్ సైట్‌ను తయారు చేసి నిరుద్యోగులకు అవకాశాలు, అకాడమీ పోస్టులు పడుతున్నాయని దరఖాస్తు చేసుకోమని వస్తున్న వార్తలు అవాస్తవమని తెలిపారు. ఈ వార్తల పై విజయవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. తెలుగు భాషను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే ఉద్దేశంతో తెలుగు మాండలికం పుస్తకమును ప్రతి జిల్లాలో ముద్రిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకాడమీ రీసెర్చ్ అసిస్టెంట్ ఎస్‌టిఎ రాజ్యలక్ష్మి, రవిప్రసాద్, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత, గిరిజనులు, కౌలు రైతుల చట్టాలు పట్టవా ?

- చట్టాలు చిట్‌ఫండ్ కంపెనీలకేనా !
- సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో దళితులు, గిరిజనులు భూములు కోల్పోతున్నా, కౌలు రైతుల కోసం చట్టాలు అమలు చేయాల్సి ఉన్నా.. వాటిని ఉల్లంఘిస్తూ, చిట్‌ఫండ్ కంపెనీల చట్టాలపై జగన్ సర్కారు దృష్టి పెట్టడం చూస్తే రాజకీయాల్లో నైతికత లోపిస్తోందనిపిస్తుందని సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు. విశాఖ జగదాంబలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం పదేపదే చెబుతున్నా అందులో కార్మికుల గురించి జగన్‌కు పట్టదా ? నిలదీశారు. మార్గదర్శి చిట్ ఫండ్ కంపెనీ విషయంలో మాత్రమే చట్టాన్ని జగన్ పట్టించుకోవడం కక్ష సాధింపు కాదా ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర సరకుల ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని, రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలపై దాష్టీకాలు పెరిగిపోతున్నా ఏ చట్టమూ జగన్‌కు గుర్తుకు రాదా ? అని ప్రశ్నించారు. తాను నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో ఇటీవల పర్యటించానని, అక్కడి దళితులపై దౌర్జన్యాలు సాగిస్తున్న వారిపై చట్టం ఎందుకు ప్రయోగించడంలేదో జగన్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. వివేకానందరెడ్డి హత్య, కోడికత్తి కేసు, మార్గదర్శి వ్యవహారం ఇలా ఏదైనా చట్టప్రకారం నడవాలన్నారు. కోడి కత్తి కేసులో కోర్టుకు రమ్మంటే తాను వస్తే ట్రాఫిక్ జామ్ అయిపోతుందని జగన్ చెప్పడం చూస్తే చట్టం నుంచి తప్పించుకోవడం కాదా ? దళితులు, గిరిజనులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎపి ఇఎపి సెట్-2023కు 2.8 లక్షల దరఖాస్తులు

- అపరాధ రుసుముతో మే 14 వరకు దరఖాస్తుకు అవకాశం : రంగజనార్ధన

ప్రజాశక్తి- అనంతపురం

ఎపి ఇఎపి సెట్-2023 (ఎపి ఇంజినీరింగ్, అగ్రికల్చర్, అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)కు మంగళవారం నాటికి 2,80,779 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఇఎపి సెట్ చైర్మన్, జెఎన్‌టియు వైఎస్ ఛాన్సలర్ రంగజనార్ధన తెలిపారు. అనంతపురం జెఎన్‌టియు విసి ఛాంబర్‌లో ఇఎపి సెట్ కన్వీనర్ బి.శోభాబిందుతో కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఎపి ఇఎపి సెట్-2023న పరీక్షలను వచ్చే నెల 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ 1,99,588 మంది ఇంజినీరింగ్, 80,642 మంది అగ్రికల్చర్, ఫార్మసీ, బిఎస్‌సి నర్సింగ్ ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రెండింటికీ దరఖాస్తు చేసుకున్న వారు 729 మంది ఉన్నారని చెప్పారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుమూ లేకుండా దరఖాస్తులు స్వీకరిస్తామని, ఏప్రిల్ 16 మే 14 తేదీ వరకు అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న వాటిలో తప్పులుంటే మే 4 నుంచి 6 లోపు సరి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. మన రాష్ట్రంలో 125, తెలంగాణలో 2 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలోని 70 శాతం సిలబస్, ద్వితీయ సంవత్సరంలోని పూర్తి సిలబస్‌తో ప్రశ్నావళి ఉంటుందని చెప్పారు. ఇఎపి సెట్‌లో వచ్చిన 75 శాతం మార్కులకు తోడు ఇంటర్‌లో వచ్చిన మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇచ్చి ర్యాంకులు ప్రకటిస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రాల విషయంలో ముందుగా మూడు ఆప్షన్లు ఇచ్చుకోవాలని చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన సెంటర్‌లో విద్యార్థులు పరీక్షలు రాసేలా అవకాశం ఇస్తామన్నారు. మే 9 నుంచి హాల్ టికెట్లు ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఎపి ఇఎపి సెట్ కో-కన్వీనర్ భానుమూర్తి, జెఎన్‌టియు రెక్టార్ ఎం.విజయకుమార్, పిఆర్‌ఒ రామశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నరసరావుపేట మెయిన్ బ్రాంచి, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, పల్నాడు జిల్లా-522601. ✆ 08647-225195, 222047

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)}

ఆంధ్రప్రదేశ్, పిన్: 522601, గుంటూరు జిల్లా, నరసరావుపేట, వినుకొండ రోడ్డు, అసెస్‌మెంట్ నెం. 930, య|| 2.871 చ||అ||, డి.నెం.13-1-1-26 కు ఉత్తరంవైపున, పాత వార్డు నెం.3, న్యూ వార్డు నెం.10, టియస్ నెం. 1551 నందు 266.2 చ||గ|| విస్తీర్ణము గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : ఉత్తరం: పదకండ్ల యల్లమందారెడ్డి-108 అ||; తూర్పు: వినుకొండ రోడ్డు-23 అ||; పడమర: కాలవ కట్ట-26 అ||; దక్షిణం: దొడ్డికుడి వెంకట రామయ్య యొక్క ఆస్తి-92 అ||.

తేది : 06-04-2023
ప్రదేశము : నరసరావుపేట
సం/- ఎజియమ్ / ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటప (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది 20.05.2021 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు 1. నరేంద్ర బాబు సుంకార, 2. నర్మదా సుంకార అనువారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 14.04.2021 నాటికి రూ.1,11,35,488.20 పైసలు (రూపాయలు ఒక కోటి పదకొండు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది మరియు ఇరువై పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

[illegible]

స్థిరాస్తుల వివరణ

[illegible]

తేది: 06 ఏప్రిల్, 2023
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

బిసిల వాటాపై మళ్లీ అధ్యయనం

రాష్ట్రపతికి బిసి సంఘాల వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిసిల వాటాపై మరోసారి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఎంపి ఆర్ కృష్ణయ్య కోరారు. మంగళవారం నాడు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును వైసిపి ఎంపి ఆర్ కృష్ణయ్య, బిసి సంఘాల నేతలు కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వినతి అందజేశారు. అనంతరం కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి హోదాలో జోక్యం చేసుకోవాలని కోరామన్నారు. రాజ్యాంగం ప్రకారం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో బిసిలకు వాటా, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని రాష్ట్రపతిని కోరినట్లు చెప్పారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, భూపేష్ సాగర్, రాము, నీల వెంకటేష్, పరుశు రామ్ తదితరులు ఉన్నారు.

ఫైన్ ప్రదర్శనలో ఎపికి 3 జాతీయ అవార్డులు

- పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇన్‌స్పైర్-మనాక్ 2020-21 పోటీల్లో భాగంగా రాష్ట్రానికి మూడు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రం (ఆర్‌బిసిసి) ఢిల్లీ కేంద్రంగా నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్-2023 (ఫైన్) ప్రదర్శనలో రాష్ట్ర విద్యార్థులు ఎగ్జిబిట్స్ విశేషంగా ఆకట్టుకుందని తెలిపారు. బహుమతి పొందిన మూడు ప్రాజెక్టుల్లో చిత్తూరు జిల్లా జంగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి చరణ్ తేజ (బ్యాక్ రెస్ట్ ఫర్ సైడ్ సీటెడ్ ఉమెన్), కె ప్రణయ (గార్లిక్ బ్యాగ్), కాకినాడ నుంచి దుర్గా ప్రసాద్ (మెషీన్ ఫర్ మేషన్) ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. రాష్ట్రపతి తిలకించి, ఎగ్జిట్ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారని పేర్కొన్నారు. కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్, డిఎస్‌టి కార్యదర్శి ప్రొఫెసరు ఎస్ చంద్రశేఖర్, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంచాలకులు అరవింద్ సి రానడె దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో విజేతలైన ఆవిష్కర్తలు కూడా తమ ఆవిష్కరణలతో పాల్గొంటున్నారని సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

భారత వృద్ధి 5.9 శాతమే : ఐఎంఎఫ్

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో భారత వృద్ధి రేటు 5.9 శాతానికే పరిమితం కావొచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) తెలిపింది. 2022-23లో 6.8 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. దీంతో పోల్చితే భారీ తగ్గుదలనే చోటు చేసుకోనుంది. 2023-24లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.9 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. 2023లో ప్రపంచ వృద్ధి రేటు 2.78 శాతానికి తగ్గొచ్చని.. వచ్చే ఏడాది 3 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. 2023-24లో భారత వృద్ధి రేటు 6.3 శాతంగా ఉండొచ్చని ఇటీవల ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. 6.4 శాతం నమోదు కావొచ్చని ఆర్‌బిఐ పేర్కొనగా.. 6 శాతమే ఉండొచ్చని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్ సంస్థ విశ్లేషించింది.

రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి, రాగులు, జొన్నలు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి, రాగులు, జొన్నలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు కేంద్ర పౌర సరఫరాలశాఖ కార్యదర్శిని మంత్రి కలిశారు. అనంతరం ఎపి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ అంశాలపై పౌరసరఫరాలశాఖ అధికారులతో చర్చించామన్నారు. మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్నానని, ఈ కాలంలో సివిల్ సప్లై మంత్రిత్వ శాఖలో అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. రైతులకు దళారీ వ్యవస్థను దూరం చేయడంతోపాటు, రైతులకు సరైన పంట ధర వచ్చేలా చేశామన్నారు.

రవాణాశాఖలోని ఎంవిలు గెజిటెడ్ అధికారులే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రవాణాశాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు (ఎఎంవి)లకు గెజిటెడ్ అధికారి హోదా ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు సర్వీస్ రూల్స్‌ను సవరిస్తూ ఈ మేరకు రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాలశాఖ కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న నోటిఫికేషన్ విడుదల చేశారు. హెడ్ కానిస్టేబుల్, సీనియర్ అసిస్టెంట్ హోదా నుంచి పదోన్నతి పొందిన ఎఎంవిలకు గానీ, నేరుగా డైరెక్ట్ రిక్రూట్‌లో వచ్చిన ఎఎంవిలకు గానీ గెజిటెడ్ హోదా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఎపి విభజన కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కేసు విచారణను సుప్రీం కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. ఉమ్మడి ఎపి మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్, తెలంగాణ వికాస కేంద్ర తదితరులు దాఖలు చేసిన పిటిషన్లు మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. మధ్యాహ్న భోజన విరామ సమయానికి ముందు ఎపి తరపున అడ్వకేట్ ఆన్ రికార్డ్స్ మెహ్ఫూజ్ నజ్కీ ఈ పిటిషన్లు విచారించాలని న్యాయమూర్తుల్ని కోరారు. ఇటీవలే రాజధాని కేసు విచారణ వాయిదా అంశాన్ని గుర్తు చేసిన జస్టిస్ కెఎం జోసెఫ్, ఈ పిటిషన్లు కూడా అవేనా అని అడిగారు. రెండు అంశాలకు సంబంధం లేదని, వేర్వేరు పిటిషన్లుగా ఇప్పటికే వేరు చేసి జాబితా చేశారని నజ్కీ వివరించారు. భోజన విరామ అనంతరం కేసుల విచారణలో భాగంగా విచారిస్తామని న్యాయమూర్తులు తెలిపారు.

సాయంత్రం కోర్టు సమయం ముగిసేనాటికి పిటిషన్లు ధర్మాసనం వద్దకు రాకపోవడంతో ఉండవల్లి అరుణ్‌కుమార్ మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ పిటిషన్లను మంగళవారం విచారిస్తామని, ఆ మేరకు విచారణ జాబితా చేర్చాలని జస్టిస్ కెఎం జోసెఫ్ రిజిస్ట్రీని ఆదేశించారు.

బిజెపి దివాలా కోరుతనం స్పష్టం

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఐకి జాతీయ హోదా రద్దుతో బిజెపి దివాలా కోరుతనం బయట పడిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. మంగళవారం నాడు ఎపి భవన్‌లో నారాయణ మీడియాతో మాట్లాడారు. సిపిఐ జాతీయ పార్టీ హోదాను ఎన్నికల కమిషన్ రద్దు చేసిందని, ఎన్నికల కమిషన్ తీరుపై కూడా గతంలో సుప్రీం కోర్టు కమిటీ వేసిందని అన్నారు. సిపిఐ అనేక పోరాటాలు చేసిందని, భూస్వామ్య విధానానికి, పెట్టుబడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని తెలిపారు. దేశంలో 26 రాష్ట్రాల్లో సిపిఐ పార్టీ ఉందని, ప్రజల్లో ఉన్నామని అన్నారు. తమ పార్టీ దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీనిపై న్యాయ, రాజకీయ పోరాటం చేస్తామని అన్నారు. కేంద్రాన్ని, సిబిఐ, ఎన్నికల సంఘాన్ని ఆర్‌ఎస్‌ఎస్ నడిపిస్తుందని విమర్శించారు.

బ్రిటన్‌తో చర్చలు ముగిసిపోలేదు

- స్వేచ్ఛా వాణిజ్యంపై మంత్రి సీతారామన్
- భారత్‌లో పెట్టుబడులు పెట్టండి
- అమెరికాలో పెట్టుబడిదారులతో మంత్రి

న్యూఢిల్లీ : బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతూనే ఉన్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సీతారామన్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. వాషింగ్టన్‌లోని పీటర్సన్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ (పిఐఐఇ)లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. చాలా వేగంగా ఎఫ్‌టిఎ అంగీకారానికి రావాలని భావిస్తున్నామన్నారు. అదే విధంగా యూరోపియన్ యూనియన్, కెనడాతోనూ స్వేచ్ఛా వాణిజ్యానికి ఆసక్తిగా ఉన్నామన్నారు. బ్రిటన్‌తో ఎఫ్‌టిఎ చర్చలు ముగిశాయని.. విఫలం అయ్యాయని ఇటీవల వచ్చిన పలు రిపోర్టుల్లో నిజం లేదన్నారు.

ఈ పర్యటనలో యుఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలోనూ మంత్రి మాట్లాడారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని అమెరికా వ్యాపారవేత్తలను ఆమె కోరారు. ప్రపంచ స్థాయి కంపెనీలు భారత దేశ అభివృద్ధిలో భాగమయ్యేందుకు అవకాశాలు కల్పిస్తోన్నామన్నారు. కోవిడ్ కాలంలోనూ పెట్టుబడిదారుల కోసం విధానపరమైన సంస్కరణలు కొనసాగించామన్నారు. డిజిటల్ చెల్లింపుల వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత పారదర్శకంగా మారిందన్నారు.

ఈ సమయంలో భారత్‌లో లభించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి పెట్టుబడిదారులకు సూచించారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ డాలర్లను దాటేసిందని అమెరికాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్ సంధు పేర్కొన్నారు.. ఇరు దేశాల సంబంధాలు ఇలానే పెరగడానికి అమెరికాలోని వాణిజ్య వర్గాల నుంచి భారత ఆర్థిక శాఖ అభిప్రాయాలను స్వీకరిస్తుందన్నారు.

ఎలన్ మస్క్‌పై ట్విట్టర్ మాజీ సిఇఒ దావా

వాషింగ్టన్ : ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్‌పై ఆ సంస్థ మాజీ ఉన్నతోద్యోగులు కోర్టుకు ఎక్కారు. ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్ సహా మాజీ లీగల్ హెడ్ విజయ గద్దె, మాజీ సిఎఫ్ఒ సెగల్ ముగ్గురు కలిసి చట్టపరంగా తమకు రావాల్సిన చెల్లింపులు చేయాలంటూ అమెరికా లోని డెలావేర్ ఛాన్సరీ కోర్టును ఆశ్రయించారు. 10 లక్షల డాలర్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అమెరికాలోని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ కమిషన్ వ్యాజ్యాలు, ప్రభుత్వ విచారణలకు సంబంధించి పలు దఫాలుగా విచారణలో భాగంగా తాము ఖర్చు చేసిన లీగల్ ఫీజులకు గాను ట్విట్టర్ తమకు ఒక మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ చెల్లించాల్సి ఉందని వారు కోర్టులో దావా వేశారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923KL2010PIC039179
నమోదిత కార్యాలయం: IV/470A(పాతది) W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుని పేరు/లోన్ ఖాతా నంబర్/శాఖ	సెక్యూర్డ్ ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనత ప్రకటన తేది
1	[illegible] NLAP0031001080/ విజయవాడ	[illegible]	17-01-2023 & Rs.956735/-	07-04-2023

తేది: 12.04.2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

నిరుద్యోగులతో పరిహాసమా?

అచ్ఛే దిన్ ఆయేగా, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, అమృత్ కాల్... ఇలా మోడీ సర్కారు నినాదాలకు కొదవ లేదు. మంచిరోజులన్నీ అదానీ, అంబానీలకే వచ్చాయని ఇప్పటికే జనం నిర్ణయానికి వచ్చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల సంగతి సరే!, ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులైనా భర్తీ చేయండి మహాప్రభో అని యువత ఘోషిస్తున్నది.

దేశంలో నిరుద్యోగ రేటు 7.5 శాతానికి పెరిగిపోయింది. పట్టణాల్లో 8.7 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 7 శాతం ఉందని సిఎంఐఇ నివేదిక తాజాగా వెల్లడించింది. దేశంలో నిరుద్యోగులకు ఆశాకిరణంలా ఉండే రైల్వే ఖాళీలను భర్తీ చేయకుండా తొక్కిపెట్టారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి మూడు లక్షల 15 వేల 780 ఖాళీలున్నట్లు భారత రైల్వే మంత్రిత్వశాఖ తాజా గణాంకాలే చెబుతున్నాయి. గత మూడేళ్లలో 1,41,886 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి కేటగిరీల్లో భర్తీ చేయాల్సిన ఉద్యోగాలు సైతం 18,670 ఖాళీగా ఉన్నాయి. గత ఏడాది మార్చి 1 నాటికి దేశంలో 9.5 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇటీవల కేంద్రప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా తెలిపింది. గత ఏడాది చివరి నాటికి రైల్వే, హోం వ్యవహారాల్లో 1.4 లక్షల ఉద్యోగాలు, సివిల్ డిఫెన్స్‌లో 2.6 లక్షల ఉద్యోగాలు, తపాలా శాఖలో 90 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయి. అగ్నివీర్ నియామకాల పేరుతో ఆర్మీ ఉద్యోగాలను సైతం నాలుగేళ్ల కాంట్రాక్టు పద్ధతికి దిగజార్చారు. నయా ఉదారవాద విధానాలు అనుసరిస్తూ అదానీ, అంబానీలలాంటి దేశ, విదేశీ కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ సర్కారుకు దేశంలో రికార్డు స్థాయిలో పెరిగిన నిరుద్యోగిత గురించి ఏమాత్రం ఫికర్ లేదు.

దేశంలో వినియోగవ్యయం తదితర అంశాలపై గణాంకాలు 2011-12 నుంచి అందుబాట్లో లేవు. 2017-18లో సేకరించిన వివరాలను సైతం విడుదల చేయకుండా కేంద్రం తొక్కిపట్టింది. ఉపాధికి సంబంధించిన గణాంకాల సేకరణకు అనుసరించే పద్ధతికి తిలోదకాలు ఇచ్చేసింది. నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్‌ఎస్‌ఎస్) అందించిన వివరాల ప్రకారం 2011-12 నుంచి 2017-18 మధ్య గ్రామీణ భారతదేశంలో తలసరి వాస్తవ నెలవారీ వ్యయంలో తొమ్మిది శాతం క్షీణత నెలకొంది. మన ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తున్న, ప్రముఖ ఆర్థిక నిపుణులతో కూడిన ప్రయివేటు సంస్థ సిఎంఐఇ నివేదికలే ఆధారం. ఆ సంస్థ గొంతునొక్కేందుకు కేంద్రం యత్నిస్తోంది. తాజాగా ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం గత నాలుగేళ్లలో 10.25 లక్షల కొత్త ఉద్యోగాలే లభించాయి. అంటే ఏటా 0.3 శాతం వృద్ధి మాత్రమే కనిపించింది. ఇది జనాభా పెరుగుదల రేటుతో పోలిస్తే చాలా తక్కువ. నిరుద్యోగుల సంఖ్య ఏటా 1.2 కోట్ల మేర పెరుగుతుందని అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. 2019 మార్చిలో 42.7 శాతంగా ఉన్న కార్మిక భాగస్వామ్య రేటు గత నెల నాటికి 39.8 శాతానికి దిగజారింది. వేతనాలు తక్కువ, ఉద్యోగ భద్రత లేకుండా పోవడంతో మహిళలు ఉద్యోగాలు, ఉపాధి వెతుక్కోవడం తగ్గించారు. నిర్మాణ రంగంలో లక్షలాదిమంది ఉపాధి కోల్పోయారు. రిటైల్ వ్యాపారంలోనూ ఇదే పరిస్థితి. ఫిబ్రవరి, మార్చి మధ్య 80 లక్షల మంది రోడ్డునపడ్డారు. కాయకష్టం చేసే వారి పరిస్థితి గురించి ఇక వేరే చెప్పనక్కర్లేదు. ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చినప్పుడు బడ్జెట్‌లో నాలుగుశాతం నిధులు కేటాయిస్తే, మోడీ ఏలుబడిలో ఈ ఏడాది కేటాయింపులు 1.3 శాతానికి పడిపోయాయి. గత ఏడాది బడ్జెట్‌లో రూ.2.87 లక్షల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.1.97 లక్షల కోట్లకు నిధులు తగ్గించారు. అంటే ఏడాదిలోనే రూ.90 వేల కోట్లు తెగ్గోశారు. కీలకమైన ప్రజా సమస్యలను పక్కదారిపట్టించేందుకు మతతత్వ అజెండాను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ముందుకు తెస్తున్నాయి.

మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక, జాతి వ్యతిరేక విధానాలపై గత వారం ఢిల్లీలో జరిగిన కిసాన్, మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీ స్పష్టమైన హెచ్చరిక చేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి రైల్వేల్లో ఖాళీలను భర్తీ చేయాలి. ఆ దిశగా ఒత్తిడి పెంచేందుకు ప్రజాపోరాటాలను ఉధృతం చేయడమొక్కటే మార్గం.

సందర్భం

ఎం.బి వర్ధంతి నేడు



విప్లవకర సిద్ధాంతమైన మార్క్సిజం, లెనినిజానికి చివరి వరకు కట్టుబడి, పీడిత ప్రజల విముక్తి కోసం విశిష్ట సేవలందించిన నేత మాకినేని బసవపున్నయ్య. భారతదేశంలో, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన వక్రీకరణకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం పోరాటం సాగించారు. మార్క్సిజం-లెనినిజం సిద్ధాంత వ్యాప్తికి, భారత ప్రజల విముక్తికి గణనీయమైన సేవలందించారు. మహత్తర తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులలో మాకినేని ఒకరు.

జననం: 14.12.1914 మరణం: 12. 4.1992

అంతర్జాతీయం

మిత్రుల మీదా అమెరికా గూఢచర్యం!

అందరికీ శకునం చెప్పే బల్లి కుడితి తొట్లో పడిందన్నట్లుగా ఉంది అమెరికా పరిస్థితి. పదేళ్ల క్రితం కేవలం వంద డాలర్ల (రూ.8,200)తో కొనుగోలుకు అందుబాటులో ఉన్న సాఫ్ట్‌వేర్‌తో ఎడ్వర్డ్ స్నోడెన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ ఉద్యోగి లక్షలాది పత్రాలను లీక్ చేశాడు. స్నోడెన్‌కు ఇటీవలనే పుతిన్ తమ దేశ పౌరసత్వాన్ని ఇచ్చాడు. అంతకు ముందు 1971లో అమెరికా రక్షణ శాఖ పత్రాలు కూడా వెల్లడయ్యాయి. అదే విధంగా 2006 నుంచి ఇప్పటి వరకు దాదాపు కోటి రహస్య పత్రాలను సేకరించి బహిర్గత పరచిన వికీలీక్స్ లక్షలాది అమెరికా రహస్య పత్రాలను వెల్లడించటంతో ప్రాచుర్యం పొందింది. వాటి గురించి అమెరికాలో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉంది. ఆ సంస్థలో ప్రముఖుడైన జూలియన్ అసాంజేను పట్టుకొనేందుకు, జైల్లో పెట్టేందుకు వీలైతే ప్రాణాలు తీసేసేందుకు చూస్తూనే ఉంది.

ఎం. కోటేశ్వరరావు

ఇప్పుడు మరోసారి అలాంటి సంచలనం మరో విధంగా చెప్పాలంటే రాసిలో తక్కువైనా వాసిలో ఎక్కువ అన్నట్లుగా వెల్లడైన వందకు పైగా పత్రాలు...అమెరికా, నాటో కూటమిని పెద్ద ఇరకాటంలో పెట్టాయనటం అతిశయోక్తి కాదు. రహస్యం, అతి రహస్యం అని దాచుకున్న రక్షణశాఖ ఫైళ్లు బయటకు వస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇంకేం వెల్లడౌతాయోనని అమెరికా మల్లగుల్లాలు పడుతోంది. ప్రపంచంలో ఎక్కడేం జరిగినా పసిగట్టి చెబుతామంటూ గొప్పలు పోయే అమెరికా తాజాగా తన ఫైళ్లను వెల్లడి చేసింది ఎవరన్నది తెల్సుకోలేక గిలగిలా కొట్టుకుంటున్నది. ఎవరు వాటిని వెల్లడించిందీ తరువాత సంగతి, అసలు ఎంత అజాగ్రత్తగా ఫైళ్ల నిర్వహణ చేస్తున్నదో లోకానికి వెల్లడైంది. అమెరికన్లతో తామేం మాట్లాడినా అవి వెల్లడికావటం తథ్యంగా ఉంది కనుక ఒళ్లు దగ్గర పెట్టుకొని వ్యవహరించాలనే ఆలోచన, జాగ్రత్తలకు ఇతర దేశాలకు చెందిన అనేక మందిని పురికొల్పింది. తమ గురించి ఎలాంటి సమాచారం సేకరించిందో అదెక్కడ వెల్లడి అవుతుందో అన్న ఆందోళన అమెరికా మిత్రదేశాల్లో కూడా తలెత్తింది.

ఈ ఫైళ్లలో ఉన్న అంశాలు వికీలీక్స్, ఇతర వాటి మాదిరి గతంలో జరిగిన ఉదంతాలు, పరిణామాల సమాచారం కాదు. వర్తమానంలో జరుగుతున్న ఉక్రెయిన్ సంక్షోభం, దాని గురించి అమెరికా అంతర్గత అంచనా, ఆందోళనలతో పాటు ఒకే కంచం ఒకే మంచం అన్నట్లుగా ఉండే ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, చివరికి తాను చెప్పినట్లు ఆడుతున్న ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ మీద కూడా గూఢచర్యానికి పాల్పడినట్లు తేలింది. ఉక్రెయిన్ దళాల వద్ద ఉన్న మందుగుండు, ఇతర ఆయుధాలు ఎప్పటివరకు సరిపోతాయి, మిలిటరీలో తలెత్తిన ఆందోళన, ఆ సంక్షోభంలో రోజువారీ అంశాల్లో అమెరికా ఎంతవరకు నిమగ్నమైంది, పెద్దగా బహిర్గతం గాని ఉపగ్రహాల ద్వారా సమాచారాన్ని సేకరించే పద్ధతులతో సహా రష్యా గురించి ఎలా తెలుసుకుంటున్నదీ, మిత్ర దేశాల మీద ఎలా కన్నేసిందీ మొదలైన వివరాలున్న పత్రాలు ఇప్పటివరకు వెలికి వచ్చాయి. రష్యన్లు తమ కంప్యూటర్లలోకి చొరబడి (హాకింగ్) సమాచారాన్ని కొల్లగొట్టారని అమెరికా ఒక కథను ప్రచారంలోకి తెచ్చింది. ఆ పత్రాల్లో ఉన్న వివరాలను బట్టి ఆ కథ అంతగా అతకటం లేదని కొందరు చెప్పారు. దాంతో పత్రాల్లో కొంత వాస్తవం కొంత కల్పన ఉందని అమెరికా అధికారులు చెవులు కొరుకుతున్నారు. తాజాగా వెల్లడైన కొన్ని ఫైళ్లు కుర్రాళ్లు ఆటలాడుకొనే వెబ్‌సైట్లలో తొలుత దర్శనమిచ్చాయి.

ఒక కథనం ప్రకారం ఐదు నెలల క్రితం అక్టోబరులో కంప్యూటర్ గేమ్స్ (ఆటలు) ఆడుకొనే ఒక డిస్కార్డ్ వేదిక (ఒక ఛానల్) మీద కొన్ని వివరాలు కనిపించాయి. మన దేశంలో ఇప్పుడు నరేంద్ర మోడీ-అదానీ పాత్రలతో కొంత మంది పిల్లలు ఆడుకుంటున్నట్లుగా ఉక్రెయిన్ సంక్షోభం మీద ఆడుకుంటున్న కుర్రకారులో ఒకడు తనది పైచేయి అని చూపుకొనేందుకు 'ఎలుగుబంటితో పంది పోరు' అంటూ ఒక వీడియోను వర్ణిస్తూ కొన్ని పత్రాలను పెట్టటంతో కొంత మంది భలే సమాచారం అంటూ స్పందించారు. దాంతో ఆ లీకువీరుడు మరిన్ని జతచేశాడు. ఆ గేమ్‌లో పాల్గొన్నవారు ఉక్రెయిన్ పోరు పేరుతో అప్పటికే నాటో కూటమి విడుదల చేసిన అనేక కల్పిత వీడియోలను కూడా పోటా పోటీగా తమ వాదనలకు మద్దతుగా చూపారు. అనేక మంది ఆ రహస్య పత్రాలు కూడా అలాంటి వాటిలో భాగమే అనుకొని తరువాత వదలివేశారు. ఐదు నెలల తరువాత మరొక ఆటగాడు తన వాదనలకు మద్దతు పొందేందుకు మరికొన్ని పత్రాలను జత చేశాడు. తరువాత అవి ప్రాచుర్యంలోకి వచ్చాయి. వాటిని రష్యన్ టెలిగ్రామ్ ఛానల్ ఎడిట్ చేసి పెట్టింది. దాన్ని బట్టి వాటిని రష్యన్లు సంపాదించి పెట్టారని భావించారు. అంతకు ముందు వాటిని చూసిన వారు ఉక్రెయిన్ పోరు గురించి ప్రచారం చేస్తున్న అనేక అవాస్తవాల్లో భాగం అనుకున్నారు తప్ప తీవ్రమైనవిగా పరిగణించలేదు. చీమ చిటుక్కుమన్నా పసిగడతామని చెప్పుకొనే అమెరికా నిఘా సంస్థలు వాటిని పసిగట్టలేకపోయినట్లా లేక జనం ఎవరూ నమ్మరులే అని తెలిసి కూడా ఉపేక్షించారా, ఒకవేళ గేమర్స్ మీద చర్యలు తీసుకుంటే లేనిపోని రచ్చవుతుందని మూసిపెడదామని చూశారా అన్నది ప్రస్తుతానికి సమాధానం లేని ప్రశ్నలు. ఆలోచించేకొద్దీ గందరగోళంగా ఉంది.

వెల్లడైన వందకు పైగా పత్రాల్లోని అనేక అంశాలను ఖరారు చేసేందుకు ఇటీవలనే అమెరికా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మార్క్ మిలే, ఇతర ఉన్నతాధికారులకు వాటిని సమర్పించారు. ఇంత త్వరగా అవి బహిర్గతం కావటం అమెరికన్లను ఆందోళనకు గురిచేస్తోంది. టాప్ సీక్రెట్లుగా పరిగణించే పత్రాలకు అంగీకారం, వాటిని పరిశీలించేందుకు అనుమతించే వారి సంఖ్య గురించి చెబుతూ 2019లో పన్నెండు లక్షల మందికి అవకాశం ఉన్నట్లు అమెరికా నేషనల్ ఇంటలిజెన్స్ డైరెక్టర్ కార్యాలయం ఇటీవలనే వెల్లడించింది. అందువలన వారిలో ఎవరైనా వాటిని వెల్లడించాలనుకుంటే ఆ పని చేయవచ్చు. అమెరికా ప్రభుత్వ విధానాలు నచ్చని ఎడ్వర్డ్ స్నోడెన్ ఒక కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నపుడు తనకు అందుబాటు లోకి వచ్చిన అనేక అంశాలను బహిర్గతపరిచాడు. టెలికమ్యూనికేషన్ కంపెనీలతో చేతులు కలిపి అమెరికా జాతీయ భద్రతా సంస్థ, ఐదు కళ్ల పేరుతో

ఈ ఫైళ్లలో ఉన్న అంశాలు వికీలీక్స్, ఇతర వాటి మాదిరి గతంలో జరిగిన ఉదంతాలు, పరిణామాల సమాచారం కాదు. వర్తమానంలో జరుగుతున్న ఉక్రెయిన్ సంక్షోభం, దాని గురించి అమెరికా అంతర్గత అంచనా, ఆందోళనలతో పాటు ఒకే కంచం ఒకే మంచం అన్నట్లుగా ఉండే ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, చివరికి తాను చెప్పినట్లు ఆడుతున్న ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ మీద కూడా గూఢచర్యానికి పాల్పడినట్లు తేలింది. ఉక్రెయిన్ దళాల వద్ద ఉన్న మందుగుండు, ఇతర ఆయుధాలు ఎప్పటివరకు సరిపోతాయి, మిలిటరీలో తలెత్తిన ఆందోళన, ఆ సంక్షోభంలో రోజువారీ అంశాల్లో అమెరికా ఎంతవరకు నిమగ్నమైంది, పెద్దగా బహిర్గతం గాని ఉపగ్రహాల ద్వారా సమాచారాన్ని సేకరించే పద్ధతులతో సహా రష్యా గురించి ఎలా తెలుసుకుంటున్నదీ, మిత్ర దేశాల మీద ఎలా కన్నేసిందీ మొదలైన వివరాలున్న పత్రాలు ఇప్పటివరకు వెలికి వచ్చాయి.

అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ గూఢచార సంస్థలతో కలసి జరుపుతున్న నిఘా బండారాన్ని వెల్లడించాడు. అమెరికా అధికారపక్షం డెమోక్రాట్లు, ప్రతిపక్షం (పార్లమెంటు దిగువసభలో మెజారిటీ పార్టీ) రిపబ్లికన్ల మధ్య ఉన్న విభేదాలు కూడా ఈ లీకుల వెనుక ఉండవచ్చన్నది మరొక కథనం. నాటో లోని పశ్చిమ దేశాలు కొన్ని అమెరికా వైఖరితో పూర్తిగా ఏకీభవించటం లేదు. అందువలన అవి కూడా దీని వెనుక ఉండే అవకాశం ఉంది. ఉక్రెయిన్ పోరులో పుతిన్ సేనలను ఓడించటం అంత తేలిక కాదని భావిస్తున్న అమెరికా కొంత మంది విధాన నిర్ణేతలు...వివాదానికి ముగింపు పలికేందుకు ఈ లీక్ దోహదం చేస్తుందని భావించి ఆ పని చేసి ఉండవచ్చని కూడా చెబుతున్నారు. రష్యా గనుక వీటిని సంపాదించి ఉంటే దానిలో ఉన్న అంశాలను తనకు అనుకూలంగా మలచుకొనేందుకు చూస్తుంది తప్ప బహిరంగ పరచదు అన్నది ఒక అభిప్రాయం. కష్టపడి సంపాదించినదాన్ని బహిర్గతం చేస్తే శత్రువు ఎత్తుగడలు మారిపోతాయి.

ఉక్రెయిన్ సంక్షోభాన్ని చర్చల ద్వారా పరిష్కరించేందుకు అమెరికా సుముఖంగా లేదని, అతి పెద్ద ఆటంకం అన్నది ఈ పత్రాల్లో తేటతెల్లమైంది. కీలకమైన గగనతల రక్షణ వ్యవస్థల కొరత, బకుమట్ పట్టణాన్ని పట్టుకోవటంలో పుతిన్ సేనల విజయం వంటి అనేక అంశాలు ఆ పత్రాల్లో ఉన్నాయి. ఈ పత్రాల్లోని సమాచారం కట్టుకథలైనా అది ప్రచారంలోకి తేవటం మానసికంగా ఉక్రెయిన్‌ను దెబ్బతీసేదిగా ఉంది. ఉద్రిక్తతలు పెరిగి మిలిటరీ రంగంలోకి దిగితే డాన్‌బోస్ ప్రాంతాన్ని పుతిన్ సేనలు అదుపులోకి తీసుకుంటాయని అమెరికాకు ముందుగానే తెలుసునని కూడా వెల్లడైంది. ఇప్పటివరకు ఉక్రెయిన్ పోరులో రెండు లక్షల మంది రష్యన్ సేనలు మరణించినట్లు సిఐఎ, అమెరికా, నాటో కూటమి దేశాలన్నీ ఊదరగొట్టాయి. ఈ పత్రాల ప్రకారం పదహారు నుంచి 17,500 మధ్య మరణించి ఉండవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థ క్షిపణులు మే రెండవ తేదీ వరకే సరిపోతాయని పేర్కొన్నారు. ఇవన్నీ ఉక్రెయిన్ మిలిటరీ, దానికి మద్దతు ఇస్తున్న తూర్పు ఐరోపా, ఇతర దేశాల నమ్మకాలను దెబ్బతీసేవే. మిత్రదేశాల కంటే తొత్తు దేశాలుగా పేరు మోసిన ఇజ్రాయెల్, దక్షిణ కొరియాల మీద కూడా అమెరికా నిఘా పెట్టినట్లు దాని రాయబారులు పంపిన నివేదికలు వెల్లడిస్తున్నాయి. న్యాయవ్యవస్థలో నెతన్యాహు ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలను వ్యతిరేకించాల్సిందిగా జనాన్ని అక్కడి గూఢచార సంస్థ మొసాద్ రెచ్చగొట్టినట్లుగా అమెరికా పత్రాల్లో ఉంది. అదే విధంగా మరొక దేశానికి వ్యతిరేకంగా ఇంకొకరికి ఆయుధాల సరఫరా తమ విధానాలకు వ్యతిరేకం అని చెబుతున్నా ఉక్రెయిన్‌కు మూడు లక్షల 30 వేల ఫిరంగి మందుగుండు సరఫరా చేయాలని దక్షిణ కొరియాను అమెరికా ఒత్తిడి చేసింది. ఫలానా తేదీలోగా జరగాలని కూడా ఆదేశించింది. ఇదంతా కేవలం నలభై రోజుల క్రితం జరిగింది. ఇది దక్షిణ కొరియాను ఇరుకున పెడుతుంది. పక్కనే ఉన్న రష్యా ఈ పరిణామాన్ని తేలికగా తీసుకోదని అక్కడి పాలక పార్టీ భావిస్తున్నది.

గతంలో స్నోడెన్, మానింగ్, వికీలీక్స్ వెల్లడించిన పత్రాలలో ఉన్న సమాచారం ఎక్కువ భాగం పాతదే కానీ అమెరికా దుష్ట పన్నాగాలను లోకానికి వెల్లడించింది. తాజా సమాచారం వర్తమాన అంశాలది కావటం అమెరికాకు ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే అమెరికాను ఎదుర్కోవటంలో చైనా, రష్యా సామర్థ్యం పెరిగింది. తాజా పత్రాలు అమెరికా ఎత్తుగడలను కూడా కొంత మేరకు వెల్లడించినందున వచ్చే రోజుల్లో వాటిని పక్కన పెట్టి కొత్త పథకాలు రూపొందించాలంటే నిపుణులకు సమయం పడుతుంది. మిగిలిన దేశాలకూ వ్యవధి దొరుకుతుంది. బలాబలాలను అంచనా వేసుకొనేందుకు వీలుకలుగుతుంది. ఇదొక్కటైతే...అనేక దేశాలు అమెరికా, పశ్చిమ దేశాలతో సంబంధాల గురించి పునరాలోచించుకొనే పరిస్థితిని కూడా కల్పించింది. తమ గురించి, తమ అంతర్గత వ్యహారాల్లో ఎలాంటి జోక్యం చేసుకుంటున్నదో అనే అనుమానాలు తలెత్తుతాయి. ఉక్రెయిన్, జెలెన్‌స్కీ ఏమైనా అమెరికాను ఎక్కువగా ఆందోళన పరుస్తున్నది ఈ అంశాలే అని చెప్పవచ్చు. ఇంకెన్ని పత్రాలు బహిర్గతం అవుతాయో చూడాల్సి ఉంది. ★

సందర్భం

కె. శాంతారావు

హష్మీ 'రాజకీయ రంగస్థలం'

ప్రజా జీవితాలకు-రాజకీయాలకు మౌలిక సంబంధం ఉన్నదనే విషయం చాలా సందర్భాల్లో విస్మరణకు గురవుతుంది. ముఖ్యంగా కళారంగంలో.

'నాటు నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిందని పొంగిపోవడం లేదని సంగీత దర్శకులు కీరవాణి అంటే, 'అద్భుతం లాంటి నిజం' అని రచయిత చంద్రబోస్ సంబరపడిపోయారు. 'బలంగం', రంగమార్తాండ' వంటి చిత్రాల్లో భావోద్వేగాలే ప్రధాన భూమిక పోషించాయనే విషయం తెలిసిందే. అయితే వాటి ప్రాధాన్యతను తక్కువ చేయడంలేదు. కానీ అదే సందర్భంలో భావోద్వేగాలకు- జీవితంలోని సుఖదు:ఖాలకు తెరవెనుక నడిచే రాజకీయాలే కారణభూతమనే విషయాన్ని కాదనలేం. అందుకే లెనిన్ మహాశయుడు అంటాడు...మీరు రాజకీయాల్లో జోక్యం చేసుకోకపోతే రాజకీయాలే మీ జీవితాల్లో చివరకు జోక్యం చేసుకుంటాయని.

రాజకీయాలను-కళారంగాన్ని తన జీవితకాల పర్యంతం అనుసంధానించినవాడు కామ్రేడ్ సఫ్దర్ హష్మి. 1954 ఏప్రిల్ 12వ తేదీన జన్మించిన హష్మి, 1989 జనవరి 1న ఢిల్లీకి సమీపాన ఘజియాబాద్ కార్మికవాడల్లో 'హల్లా బోల్' నాటిక ప్రదర్శిస్తుండగా కాంగ్రెస్ కిరాయి గూండాల చేతిలో అమానుషంగా హత్యగావించబడిన విషయం విదితమే. స్వానుభవంతో తాను రూపొందించిన ఆధునిక వీధినాటిక ప్రక్రియను ఆ విధంగా పోరాట ఆయుధంగా మలచి పీడిత ప్రజలకు అందించాడు. సమకాలీన ప్రజా కళాకారులకు అలా తిరుగులేని మార్గదర్శకుడయ్యాడు.

అక్రమాలు, దోపిడీ, అణచివేత తీవ్రమవుతున్న కొద్దీ ప్రజా ఉద్యమాలు పెల్లుబుకుతూనే ఉంటాయి. ఈ పెల్లుబికే ప్రజా ఉద్యమాల్లో రంగస్థలాన్ని (థియేటర్‌ను) చైతన్యవంతంగా మమేకం చేయడం, అదీ ఓ రాజకీయ కర్తవ్యంగా గుర్తెరిగి దీక్షగా చేయడం సాధారణమైన పని కాదు. ప్రాపంచిక దృక్పథం, కళానైపుణ్యం, స్థానిక ప్రజల సాంస్కృతిక స్థాయి, అన్నింటిని గమనంలోకి తీసుకుని సందర్భోచిత చాకచక్యంతో పనిచేసినప్పుడు మాత్రమే వీధినాటికను శక్తివంతంగా ఉద్యమాల్లో మమేకం చేయగలం. ఇది కత్తి మీద సాము లాంటి కష్టసాధ్యమైన పని అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

రాజకీయ చైతన్యాన్ని అత్యున్నత చైతన్యంగా హష్మి భావిస్తాడు. తమను ఎవరు ఎలా పాలిస్తున్నారో కచ్చితంగా ప్రజలు తెలుసుకోవాలి. అక్రమాలను ప్రశ్నించాలి. హక్కుల్ని సాధించుకోవాలి. అదీ సమిష్టి ఉద్యమాల ద్వారా, సమరశీల పోరాటాల ద్వారా. మన ప్రజాస్వామ్య జీవన గమనంలోనే ఈ చారిత్రిక సత్యం ఇమిడి ఉన్నది. దీనిని విస్మరిస్తే ఎలా..? ప్రజా రాజకీయాలంటే ఇవిగాక మరేమిటి? అని అడుగుతాడు.

హష్మి వీటన్నిటా నిర్మాణాత్మకంగా కృషి చేశాడు గనుకనే అందరికంటే ఓ మెట్టు పైస్థాయిలో ఉన్నాడు. కళకు తప్పనిసరిగా ఓ సామాజిక ప్రయోజనం ఉన్నదని నమ్ముతూ...వీధుల్లో ప్రదర్శించే ప్రతి కళను (రంగస్థలంను) ప్రజా కళగా హష్మి భావించలేదు.

ఎక్కడబడితే అక్కడ, ఎలా బడితే అలా, అలరించే కళలు పుంఖాను పుంఖాలుగా ఉంటాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటాయి. కానీ వీటిల్లో ఆలోచింపచేసేవి ఎన్ని? కదిలించేవి ఎన్ని? ప్రజలను ఉద్యమ బాటన నడిపించేవి ఎన్ని? ఉరకలతో పరుగులెత్తించేవి ఎన్ని? ఇవన్నీ ప్రజా కళాకారులు ఎప్పటికప్పుడు ప్రశ్నించుకోవాల్సిందే. నిత్య విద్యార్థిలా తమని తాము సరిదిద్దుకోవాల్సిందే.

ఒక పక్క నిరంతరం మారుతున్న రాజకీయాలను అధ్యయనం చేయాలి. మరో పక్క కళారంగంలో వస్తున్న నూతన పోకడల్లో సానుకూలమైన వాటిని అధ్యయనం చేయాలి. ప్రజా కళాకారులు ఈ జోడు గుర్రాల స్వారీ అధ్యయనాన్ని ఆపకుండా నిత్యం కొనసాగించాలని హష్మి నొక్కి చెబుతాడు. ఒకటి ముందుకు పోతే రాజకీయవాదిగాను, మరొకటి ముందుకుపోతే కేవలం కళాకారునిగాను మిగిలిపోయే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తాడు. రాజకీయ చైతన్యాన్ని అత్యున్నత చైతన్యంగా హష్మి భావిస్తాడు. తమను ఎవరు ఎలా పాలిస్తున్నారో కచ్చితంగా ప్రజలు తెలుసు కోవాలి. అక్రమాలను ప్రశ్నించాలి. హక్కుల్ని సాధించుకోవాలి. అదీ సమిష్టి ఉద్యమాల ద్వారా, సమరశీల పోరాటాల ద్వారా. మన ప్రజాస్వామ్య జీవన గమనంలోనే ఈ చారిత్రిక సత్యం ఇమిడి ఉన్నది. దీనిని విస్మరిస్తే ఎలా..? ప్రజా రాజకీయాలంటే ఇవిగాక మరేమిటి? అని అడుగుతాడు.

'వీధి నాటిక ప్రక్రియ' ఒక వార్తా పత్రికను దృశ్యమాన రూపంలో నడిపించడం వంటిది. సమకాలీన అంశాల మీద, రోజువారీ పరిణామాల మీద, వార్తా పత్రికలకు ఏది మంచి? ఏది చెడు? అన్న వివేచన కలిగించేలా వార్తలు ఇస్తాయో... వీధినాటిక దృశ్యమాన రూపంలో ఆ పని చేయగలగాలి. వీధినాటికను కేవలం ప్రచారాందోళన సాధనంగా పరిమిత దృష్టితో చూడకూడదు. సాంస్కృతికంగా వెనుకబడి ఉన్న కార్మికులకు, కష్టజీవులకు ఆ భర్తీ చేయగల సాధనంగా వీధినాటిక ప్రక్రియను మలచాలి' అని దిశానిర్దేశం చేశాడు హష్మి. అంటే ఆధునిక వీధినాటిక సిద్ధాంత రూపకర్త హష్మి అని చెప్పక తప్పదు.

1978లో ఆ నాటి కార్మికవర్గ సమస్యలపై 'మిషన్' వీధినాటికను తన జనమ్ బృందంచే ప్రదర్శింపజేశాడు హష్మి. అనూహ్య ఆదరణ లభించింది. ఏమిటిది? ఎలా జరిగింది? బృందంలోని ప్రతి ఒక్కరిలో అదే మథనం. ఏ హంగులూ లేవు. ఆహార్యం, తెరల ఆర్భాటాలు కానరావు, పట్టపగలు నడిరోడ్డుపై ప్రదర్శన. అప్పుడు అర్థమయింది...విషయం వారిదైతే (ప్రేక్షకులదైతే) ఓ ప్రధాన సమస్యను వారు ఎదుర్కొంటుంటే, దానినే ఇతివృత్తంగా తీసుకుంటే చాలా తేలికగా ఆ కళారూపానికి ఆ ప్రజానీకం ఆకర్షితమవుతుందని. వారి ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చింది. 'ఈ ప్రాతిపదికపైనే వీధినాటిక స్వభావాన్ని మనం పసిగట్టాలి. అవసరమైన కొత్త వ్యాకరణం (గ్రామర్) కనిపెట్టాలి' అనే నిర్ణయానికి హష్మి రావడం, ముసాయిదాను రూపొందించి ప్రతిపాదించడం అన్నీ వెనువెంటనే జరిగిపోయాయి. ఈ వీధినాటిక సిద్ధాంత పత్రం చిన్నదే గావచ్చు. కానీ అది భావోద్వేగ పరంగానే కాదు హేతుబద్ధంగా కూడా ఉంటుందని హష్మి సహచరుడు సుధన్వా దేశ్‌పాండే తను రచించిన 'హల్లా బోల్' పుస్తకంలో పేర్కొంటాడు.

హష్మి నాటకాలు 'హల్లా బోల్', 'చక్కా జామ్', 'ఔరత్', 'గావ్ సే షెహర్ తక్', 'మత్ బాటో ఇన్‌సాన్ కో' మొదలైనవన్నీ ఇదే వ్యాకరణంతో కష్టజీవుల ఇతివృత్తాలతో సాగుతాయి. పాలకుల రాజకీయ విధానాల కారణాన ఆ జీవితాలు ఎలా ఆటుపోట్లకు లోనవుతున్నాయో తెలుపుతూ, సంఘటితంగా పోరాడి సమస్యను పరిష్కరించుకోవాల్సిన సత్యాన్ని చాటుతాయి.

అయితే ఈ చెప్పే పద్ధతి కేవలం నినాదప్రాయంగా ఉంటే ఆ కళారూపం ఆందోళనారూపంగానే ఆగిపోతుంది. కళాత్మకంగా చెప్పగలిగినప్పుడు మాత్రమే అది ప్రజల్ని కదిలించగలదు. ప్రజల హృదయాలను హత్తుకుని కదిలించేలా రసాత్మకంగా చెప్పగలిగామా లేదా అన్నది ప్రజా కళాకారులకు ఎప్పుడూ పరీక్షే.

ఇక్కడే కళాకారుల ప్రతిభ, కౌశల్యం, నైపుణ్యం తప్పనిసరి. ఇది సాధన ద్వారానే వస్తుందని హష్మికి స్పష్టంగా తెలుసు గనుకనే నిత్యం రాజకీయ అవగాహనతో కూడిన కళాకారుల వర్క్‌షాపుల్లో, శిక్షణా శిబిరాల్లో ఓ బోధకుడిగా మునిగి తేలేవాడు. అందుకే హష్మి వీధినాటిక ప్రక్రియ రాజకీయ రంగస్థలంగా (పొలిటికల్ థియేటర్) గణతికెక్కింది. ప్రజా కళాకారులకు ఇది శిరోధార్యం.

/ నేడు షఫ్దర్ హష్మి జయంతి /

/వ్యాసకర్త సెల్: 9959745723 /

జనవాక్యం

సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీ!

కరోనా వచ్చిందని, ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు వచ్చాయని మూడు సంవత్సరాల క్రితం దేశ ప్రధాని మోడీ గారు సీనియర్ సిటిజన్లకి ఇచ్చే రైల్వే చార్జీ రాయితీని రద్దు చేశారు. ఆ తరువాత పెట్రోలు రేట్లు, వంట గ్యాస్ రేట్లు విపరీతంగా పెంచేశారు. వంటగ్యాస్‌లో అంతకుముందు కొంత రాయితీ ఉండేది. అది కూడా తీసేశారు. నిజంగా ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బంది అని అనుకున్నా కూడా కొంతమంది బడా పెట్టుబడిదారులకు బ్యాంకులు ద్వారా అప్పులు ఇచ్చి, వేల కోట్ల రూపాయలను వారికి పారు బాకీ కింద రద్దు చేశారు. ఇది ఎలా సాధ్యమని సామాన్యుడు ప్రశ్నిస్తున్నాడు. ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు అన్ని రకాల అలవెన్సులు, సౌకర్యాలు కొనసాగిస్తున్నది ప్రభుత్వం. నిజంగా ఆర్థిక ఇబ్బంది అయితే వారికి ఇచ్చే రాయితీలు రద్దుపరచాలిగదా! అది జరగలేదు. పైగా వారికి సౌకర్యాలు పెంచారు. ఎందుకీ పక్షపాతం? ఇప్పటికైనా సీనియర్ సిటిజన్లకు రైల్వే చార్జీలలో రాయితీని తిరిగి పునరుద్ధరించాలి. పెరిగిన రేట్ల సమయాన ఎంతోకొంత మేలు జరుగుతుంది.

\- నార్నె వెంకట సుబ్బయ్య

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps@ gmail.com

సిపిఎం ర్యాలీపై పోలీసుల దాడి

• అడ్డుకున్న ప్రజలు, కార్యకర్తలు • పోలీసుల క్షమాపణ

హౌరా : మత విద్వేషాలు, హింసను వ్యతిరేకిస్తూ లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యాన శాంతియుతంగా నిర్వహించిన ర్యాలీపై పోలీసులు దాడి చేశారు. పశ్చిమబెంగాల్ లోని హౌరాలో సోమవారం సాయంత్రం ర్యాలీ నిర్వహిస్తుండగా, బిమన్ బసు, రాష్ట్ర కార్యదర్శి సలీం, శ్రీదిప్ భట్టాచార్య తదితరులను వాహనాల నుంచి కిందకు దించారు. వాహనం అద్దాలను కూడా ధ్వంసం చేశారు. ఈ చర్యను నిరసిస్తూ కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజలు రోడ్డుపై బైఠాయించారు. ఎస్‌పితోపాటు ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని, సలీమ్ తదితర నాయకులకు క్షమాపణ చెప్పారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ హింసాకాండను అడ్డుకునేందుకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న తమను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారని చెప్పారు. రామనవమి ర్యాలీ పేరుతో సంఘపరివార్ గూండాలు మారణాయుధాలతో ప్రదర్శన చేసి, హింసకు పాల్పడినప్పుడు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు.

నా అధికారాలకు పరిమితులు విధిస్తారా?

• న్యాయవాదిపై సిజెఐ ఆగ్రహం

న్యూఢిల్లీ : తన అధికారాలకు పరిమితులు విధిస్తారా? అని ఒక న్యాయవాదిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు విచారణ కోసం ఒక న్యాయవాది సిజెఐ ముందు ప్రస్తావించినప్పుడు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన దగ్గర ట్రిక్స్ ప్లే చేయవద్దని న్యాయవాదిని హెచ్చరించారు. విచారణ సమయంలో చంద్రచూడ్ చాలా అరుదుగా మాత్రమే ఈ విధంగా తన శాంత స్వభావాన్ని కోల్పోతారు. ఈ నెల 17న పిటీషన్‌ను విచారిస్తామని చెప్పినా, తన పిటీషన్‌ను వేరొక ధర్మాసనంలో ముందస్తుగా విచారించాలని న్యాయవాది కోరడంతో సిజెఐ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల ప్రకటన
ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లి, తెనాలి
(రి.నెం. AMC/GNT/DCO/2001/532)

పై తెలిపిన సొసైటీలోకి పాలకవర్గ సభ్యులైన శ్రీ దావులూరి చక్రధర్ చౌదరి, శ్రీ పాకలపాటి శివ రామ బ్రహ్మాచార్యులు గార్ల పదవీ కాలం ది.30-04-2023తో ముగియనున్నందున ఏర్పడుచున్న రెండు పాలకవర్గ సభ్యుల పదవులకు ది.30-04-2023 నుండి ది.30-04-2028 వరకు పదవీ కాలానికి రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించబడును. ఓటింగు అర్హత కలిగిన సొసైటీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు సొసైటీ కార్యాలయములో గాని, ఎన్నికల అధికారిని గాని సంప్రదించవచ్చును.

1 12-04-2023: బుధవారము---ఎన్నికల ప్రకటన
2 17-04-2023: సోమవారము---ఓటర్ల జాబితా ప్రకటన
3 19-04-2023: బుధవారము---నామినేషన్లు దాఖలు చేయుట
ఉదయము గం॥10-00ల నుండి మధ్యాహ్నం గం॥ 2-00ల వరకు
4 20-04-2023: గురువారము---నామినేషన్లు పరిశీలన
ఉదయము గం॥10-00ల నుంచి సొసైటీ కార్యాలయములో
5 21-04-2023: శుక్రవారము---నామినేషన్ల ఉపసంహరణ
ఉదయము గం॥10-00ల నుండి మధ్యాహ్నం గం॥ 2-00ల వరకు
6 21-04-2023: శుక్రవారము---తుది జాబితా ప్రకటన
సాయంత్రం గం॥5-00లకు
7 30-04-2023: ఆదివారము---పోలింగ్ సొసైటీ కార్యాలయము, తెనాలి లో
ఉదయము గం॥10-00ల నుండి మధ్యాహ్నం గం॥ 2-00ల వరకు

ఎన్నిక రహస్య పద్ధతిన జరుపబడును. తుది ఓటర్ల జాబితా ది.30-04-2023 ఆదివారము సాయంత్రం గం॥ 4-00లకు ప్రకటించబడును. ఎన్నికల్లో పాల్గొను అభ్యర్థులే రుసుము చెల్లించి ఓటర్ల లిస్టు పొందవచ్చును.

ఇట్లు
s/d కె.కృష్ణయ్య,
ఎలక్షన్ ఆఫీసర్,
అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటిస్(రిటైర్డ్)

తెనాలి
ది.12-04-2023

వర్షాకాల సమావేశాల్లో సమాచార రక్షణ బిల్లు

• సుప్రీంకోర్టులో కేంద్రం

న్యూఢిల్లీ : నూతన సమాచార రక్షణ బిల్లు సిద్ధమైందని, దానిని రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెడతామని కేంద్రప్రభుత్వం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్ కేఎం జోసఫ్ నేతృత్వంలో అజయ్ రస్తోగీ, అనిరుద్ధ బోస్, హృషీకేశ్ రాయ్, సిటి రవికుమార్‌తో కూడిన ధర్మాసనానికి అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. జస్టిస్ జోసఫ్ జూన్ 16న పదవీవిరమణ చేస్తున్నందున కొత్త బెంచ్ ఏర్పాటు కోసం ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు నివేదించనున్నట్లు తెలిపింది. వినియోగదారులు చేసుకున్న కాల్స్, పంపిన ఫొటోలు, వీడియోలు, పత్రాలను మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించి వాట్సప్, దాని మాతృసంస్థ ఫేస్‌బుక్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని సవాలు చేస్తూ ఇద్దరు విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారిస్తోంది. ఈ ఒప్పందం తమ వ్యక్తిగత గోప్యతకు, వాక్ స్వాతంత్ర్యానికి భంగకరమని పిటిషనర్లు వాదించారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 06.04.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.: డిఆర్‌ఎమ్/వర్క్స్/ఎస్‌సి/54-57/2023/ఓటి
PUB/0366

భారత రాష్ట్రపతి మరియు దిగువసంకందారులు తరఫున క్రింద పేర్కొన్న పనుల కొరకు 03.05.2023, 14.00గం. వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. ఇ-టెండర్ నం.: 54-ఎన్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: రామగుండం, మంచిర్యాల మరియు పెద్దపల్లి: అమృత భారత్ స్టేషన్ పథకం కింద ఇప్పటికే ఉన్న స్టేషన్ భవనానికి మెరుగుదలలు/చేర్పులు, ప్లాట్‌ఫారమ్ సర్ఫేసింగ్‌కు మెరుగుదల, ముఖభాగం మెరుగుదలలు, పోర్టికో/పోర్చ్, టాయిలెట్ బ్లాక్, సర్క్యులేటింగ్ ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ మొదలైన వాటితో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం. సుమారు టెండర్ విలువ: (రూ.) 17,81,95,454/-, ఇఎమ్‌డి: (రూ.) 10,41,000/-, పూర్తి కాలం నెలల్లో : 10, నిర్వహణ కాలం నెలల్లో : 36.

2. ఇ-టెండర్ నం.: 55-డబ్ల్యూ-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద (పర్లి, తాండూరు, బీదర్, వికారాబాద్ మరియు జహీరాబాద్ స్టేషన్లు) లో ఇప్పటికే ఉన్న స్టేషన్ భవనానికి మెరుగుదలలు/ చేర్పులు, ప్లాట్‌ఫారమ్ సర్ఫేసింగ్ మెరుగుదలలు, ముఖభాగం మెరుగుదలలు, పోర్టికో/పోర్చ్, టాయిలెట్ బ్లాక్, సర్క్యులేటింగ్ ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ మొదలైన వాటితో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం. సుమారు టెండర్ విలువ: (రూ.) 26,67,37,460/-, ఇఎమ్‌డి: (రూ.) 14,83,700/-, పూర్తి కాలం నెలల్లో : 10, నిర్వహణ కాలం నెలల్లో : 36.

3. ఇ-టెండర్ నం.: 56-సిఆర్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: ఎస్‌సి-కెజెడ్‌జె సెక్షన్: ఎస్ డబ్ల్యూ 1) అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కెజెడ్‌జె, జెడ్ ఎన్ మరియు వైఎడిడి స్టేషన్లలో ఇప్పటికే ఉన్న స్టేషన్ భవనం, ముఖభాగం మెరుగుదలలు, పోర్టికో/పోర్చ్, టాయిలెట్ బ్లాక్, సర్క్యులేటింగ్ ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ మొదలైన వాటికి మెరుగుదలలు / చేర్పులతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం. ఎస్‌డబ్ల్యూ 2) అమృత భారత్ స్టేషన్ పథకం కింద కెజెడ్‌జె, జెడ్ ఎన్, వైఎడిడి వద్ద ప్లాట్‌ఫారం సర్ఫేస్ అభివృద్ధి. సుమారు టెండర్ విలువ : (రూ.) 18,93,35,862/-, ఇఎమ్‌డి: (రూ.) 10,96,700/-, పూర్తి కాలం నెలల్లో : 09, నిర్వహణ కాలం నెలల్లో : 36.

4. ఇ-టెండర్ నం.: 57-ఎస్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: కెజెడ్‌జె-బిజెడ్‌జె మరియు డికెజె-ఎమ్‌యుజిఆర్ స్టేషన్: ఎస్ డబ్ల్యూ 1) వరంగల్, ఖమ్మం, మదిర, మహబూబాద్ మరియు భద్రాచలం రోడ్డు: అమృత భారత్ స్టేషన్ పథకం కింద ఇప్పటికే ఉన్న స్టేషన్ బిల్డింగ్, ముఖభాగం మెరుగుదలలు, పోర్టికో/పోర్చ్, టాయిలెట్ బ్లాక్, సర్క్యులేటింగ్ ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ మొదలైన వాటికి మెరుగుదలలు/జోడింపులతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం. ఎస్ డబ్ల్యూ 2) అమృత భారత్ స్టేషన్ పథకం కింద డబ్ల్యూఎల్, ఎమ్ఎబిడి, కెఎమ్‌టి, బిడిసిఆర్ మరియు ఎమ్‌డిఆర్ స్టేషన్ల వద్ద ప్లాట్‌ఫారం ఉపరితలం మరియు దివ్యాంగుల సౌకర్యాలకు మెరుగుదలలు. సుమారు టెండర్ విలువ : (రూ.) 29,18,99,668/-, ఇఎమ్‌డి: (రూ.) 16,09,500/-, పూర్తి కాలం నెలల్లో : 10, నిర్వహణ కాలం నెలల్లో : 36.

1. టెండర్‌దారులు ఇ-టెండరింగ్‌లో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పాల్గొనాల్సి ఉంటుంది మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు.
2. భావి టెండరర్లు ఆన్‌లైన్ చెల్లింపులు/బిజి ద్వారా మాత్రమే ఇఎమ్‌డి ని చెల్లించాలని అభ్యర్థించారు.
3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
4. కాబోయే టెండర్లందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించారు.

సీనియర్.డిఇఎన్/సిఓ-ఓఆర్‌డి/ సికింద్రాబాద్.
A0514

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

ప్రజాస్వామ్య మూల స్తంభాలను కూలదోస్తున్న కేంద్రం

సోనియాగాంధీ

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్య మూలస్తంభాలను కేంద్ర ప్రభుత్వం కూలదోస్తోందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ విమర్శించారు. " నిర్బంధపు మౌనం దేశ సమస్యలను పరిష్కరించదు" అనే పేరుతో ఓ జాతీయ వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో మోడీ ప్రభుత్వంపై సోనియా విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలోని మూడు స్తంభాలను క్రమపద్ధతిలో కూల్చివేస్తోందని అన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అంశాలు, అదానీ కుంభకోణం, బడ్జెట్ వంటి అంశాలపై చర్చను మరుగునపడేసేందుకు, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలను అడ్డుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. కీలక సమస్యలు, సున్నిత అంశాలను వదిలివేయడం లేదా ఘాటైన పద ప్రయోగాలతో ఆ అంశాల నుండి పక్కకు తప్పుకోవడాన్ని మోడీ ప్రకటనలు ప్రస్ఫుటం చేస్తాయని సోనియా మండిపడ్డారు. ప్రతిపక్షాలు సమైక్యంగా ప్రభుత్వంపై పోరాడుతుండటంతో వాటిని ఎదుర్కొనేందుకు కేంద్రం అసాధారణ చర్యలను ఆశ్రయిస్తూ.. ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటుతో పాటు ఆయన ప్రసంగంలోని కొంత భాగాన్ని పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడాన్ని సోనియా ప్రస్తావించారు. పార్లమెంట్‌లో ఎలాంటి చర్చా చేపట్టకుండా రూ. 45 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించడానికి రాహుల్ అంశాన్ని లేవనెత్తారని దుయ్యబట్టారు. ఆర్థిక బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాని మోడీ మీడియా కవరేజీతో తన నియోజకవర్గంలో ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో బిజీగా ఉన్నారని పేర్కొన్నారు. తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి ప్రస్తావించలేదని మండిపడ్డారు. అంటే దేశంలో 'సమస్యలు లేనట్లే' నా అని ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని, ఈడీ, సీబీఐ కేసుల్లో 95 శాతానికి పైగా ప్రతిపక్ష నేతలపైనే బనాయించారని సోనియా గాంధీ మండిపడ్డారు. అయితే బిజెపిలో చేరిన వారిపై కేసులు మాత్రం ఆవిరవుతున్నాయని ఆరోపించారు. జర్నలిస్టులు,కార్యకర్తలు, ప్రముఖ హక్కుల సంస్థలపై జాతీయ భద్రతా చట్టాలను ప్రయోగిస్తోందని మండిపడ్డారు. అలాగే కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు రిటైర్డ్ జడ్జీలపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు. న్యాయవ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసే వ్యవస్థాగత ప్రయత్నమని అన్నారు. బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లు విద్వేషాలను రెచ్చగొడుతూ, హింసకు పాల్పడుతున్నా, ప్రధాని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మతపరమైన పండుగలను ఉత్సాహంగా, వేడుకగా జరుపుకోవడానికి బదులుగా ఇతరులను భయపెట్టేందుకు, వేధించేందుకు వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, దీంతో రాబోయే కొద్ది నెలలు మన ప్రజాస్వామ్యానికి కీలకమైన పరీక్ష కానుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేం దుకు భావసారూప్యత ఉన్న పార్టీలన్నింటితోనూ కాంగ్రెస్ చేతులు కలుపుతోందని తెలిపారు.

బిజెపి తొలి జాబితా విడుదల

బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 189 మంది అభ్యర్థులతో తొలి విడత జాబితాను మంగళవారం రాత్రి బిజెపి విడుదల చేసింది. ఇందులో 52 మంది కొత్తవారికి అవకాశం కల్పించింది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేల పేర్లను ఈ జాబితాలో తొలగించారు. రెండో జాబితా కూడా త్వరలోనే వస్తుందని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్, జెడిఎస్ దాదాపు అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. బిజెపి మాత్రం అభ్యర్థుల ఎంపికలో మల్లగుల్లాలు పడుతోంది. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తన సిట్టింగ్ స్థానం షిగ్గాన్ నుంచే మరోసారి బరిలోకి దిగుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప తనయుడు విజయేంద్ర షికారిపుర నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో 1983 నుంచి యడియూరప్ప ఏడు సార్లు విజయం సాధించారు. మంత్రి బి. శ్రీరాములు బళ్లారి రూరల్ నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి సిటి రవి చిక్‌మంగళూరు నుంచి పోటీ చేయనున్నారు. కీలక నియోజకవర్గాలైన పద్మనాభనగర్, కనకపుర స్థానాల్లో ఆర్.అశోక్ బరిలోకి దిగనున్నారు. ఈ స్థానాల్లో ఆయనకు ప్రత్యర్థిగా కెపిసిసి అధ్యక్షుడు డీకే శివకుమార్ పోటీ చేయనున్నారు. మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు పోటీగా వరుణ నియోజకవర్గం నుంచి సీనియర్ నేత సోమన్న నిలవనున్నారు. చామరాజనగర్ నుంచి కూడా సోమన్న బరిలో నిలిచారు.



రెబల్‌గా బరిలోకి దిగుతా : జగదీష్ షెట్టర్

జగదీశ్ షెట్టర్

ఈశ్వరప్ప

బెంగళూరు: తనకు టికెట్ కేటాయించకపోతే రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానని బిజెపి పార్టీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షెట్టర్ ప్రకటించారు. ఒకవేళ అదే జరిగితే తాజా ఎన్నికల్లో తొలి బిజెపి రెబల్ అభ్యర్థి ఆయనే అవుతారు. అభ్యర్థుల జాబితాను విడుదల చేసే వరకు వేచి చూస్తానని, ఒక వేళ సీటు ఖరారు కాకపోతే స్వతంత్రంగా బరిలోకి దిగుతానని షెట్టర్ పేర్కొన్నారు. హుబ్బళ్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన.. ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

ఎన్నికల రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నా : ఈశ్వరప్ప

ఎన్నికల రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లు బిజెపి ప్రముఖ నాయకులు, శివమొగ్గ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఈశ్వరప్ప మంగళవారం ప్రకటించారు. బిజెపి అధ్యక్షులు జెపి నడ్డాకు పంపిన లేఖలో ' ఎన్నికల రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలనుకుంటు న్నాను. ఈ అసెంబ్లీ ఎన్నికలకు ఏ నియోజకవర్గం నుంచి కూడా నా పేరును పరిగణనలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను' అని ఈశ్వరప్ప పేర్కొన్నారు. ఈశ్వరప్ప ఎమ్మెల్యే, మంత్రిగానే కాదు, కర్ణాటక బిజెపి అధ్యక్షులుగా పని చేశారు. మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్పతో కలిసి రాష్ట్రంలో బిజెపి బలపడ్డానికి కృషి చేశారు. ఇలాంటి ఈశ్వరప్ప ఎన్నికలకు దూరంగా ఉండటం బిజెపికి ఖచ్చితంగా నష్టం కలిగిస్తుంది. తన కుమారుడు కెఇ కాంతేష్ కోసమే ఈశ్వరప్ప ఈ నిర్ణయం తీసుకున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

బ్రిటన్‌లో జూనియర్ డాక్టర్ల సమ్మె

• ఆసుపత్రుల వద్ద వేలాదిమంది పికెటింగ్

లండన్ : బ్రిటన్‌వ్యాప్తంగా మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు వేలాదిమంది జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగారు. ఇంగ్లండ్ వ్యాప్తంగా ఆస్పత్రుల వద్ద పికెటింగ్‌లు చేపడుతున్నారు. మార్చిమాసంలో కూడా వీరు మూడు రోజుల పాటు సమ్మెకు దిగారు. అప్పుడు ప్రజల నుండి మంచి మద్దతు లభించింది. ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందని భావిస్తున్నారు. ప్రాణాలు కాపాడే ఆపరేషన్లు చేసినా, పదేళ్ల పైబడిన అనుభవం వున్నా 24 నుంచి 28 పౌండ్ల వరకు మాత్రమే చెల్లిస్తున్నారని బ్రిటీష్ మెడికల్ అసోసియేషన్ (బిఎంఎ) పేర్కొంది. తాము చేస్తున్న పనులను దృష్టిలో పెట్టుకుంటే జూనియర్, సీనియర్ అనే భావనే లేదని ఒక జూనియర్ డాక్టర్ వ్యాఖ్యానించారు. నార్త్ వెస్ట్ ఇంగ్లండ్‌కి చెందిన సర్జన్ డాక్టర్ జెన్నిఫర్ బార్క్ మాట్లాడుతూ, ఆపరేషన్ థియేటర్‌లో గంటల పాటు శ్రమించి బయటకు వస్తే మాకు చెల్లించేది గంటకు 19 పౌండ్లా? అని ప్రశ్నించారు. పికెటింగ్‌లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఏళ్ల తరబడి చదువు, తీవ్ర స్థాయిలో శిక్షణ పొంది అత్యధిక ఒత్తిడితో కూడిన వాతావరణంలో అత్యంత నైపుణ్యంతో కూడిన విధి నిర్వహణ చేస్తున్నామని అన్నారు. 2008లో తమ ఆదాయం ఎంత వుందో ఆ స్థాయికి వెళ్లాలంటే 35శాతం వేతనాలు పెంచాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. వేతనాల్లో ఈ పెంపు రిక్రూట్‌మెంట్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి సాయపడు తుందని బిఎంఎ పేర్కొంది. ఈ సమ్మెల వల్ల వందలాది ఆపరేషన్లు ఆగిపోతాయని, విధి నిర్వహణలో ఒడిదుడుకులు ఎదురవుతాయంటూ ఆరోగ్యమంత్రి స్టీవ్ బార్క్లే విమర్శిం చారు. తగినన్ని నిధులు లేకపోవడం, సిబ్బంది కొరత, ఎన్‌హెచ్‌ఎస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలుపుచేయడం వంటి కారణాల వల్ల ఇప్పటికే వేలాది ఆపరేషన్లు నిలిచిపోయాయని బిఎంఎ ఎదురు ప్రశ్నించింది.

లూలా నేతృత్వంలో బ్రెజిల్‌లో ఏం జరుగుతోంది ?

• వందరోజుల పాలనాతీరుపై సమీక్ష

బ్రసీలియా : బ్రెజిల్ వర్కర్స్ పార్టీ (పిటి) నేతృత్వంలో అధ్యక్షుడు లూలా డసిల్వా ప్రభుత్వ పాలనకు సోమవారంతో వంద రోజులు పూర్తయ్యాయి. కొత్త ప్రభుత్వ పాలనాతీరును సమీక్షించడానికి ఇదొక మైలురాయి వంటిది. ఈ నేపథ్యంలో బ్రెజిల్ ఆన్‌లైన్ వార్తాపత్రిక డీ ఫ్యాక్టో నిపుణులతో, ప్రజా ఉద్యమాల ప్రతినిధులతో మాట్లాడింది. ఈ వందరోజుల ప్రభుత్వం ఎలా పనిచేసిందీ వివరాలు కనుగొంది.జనవరి 8న తీవ్రవాదుల దాడుల నేపథ్యంలో న్యాయ మంత్రిత్వ శాఖ తీసుకున్న చర్యలు చాలా కీలకమైనవని శావోపోలో కేథలిక్ యూనివర్శిటీలో పాలిటిక్స్ ప్రొఫెసర్ వేరా చయా వ్యాఖ్యానించారు. మాజీ అధ్యక్షుడు బోల్సనారోకి చెందిన మద్దతుదారులను అరెస్టు చేయడం ద్వారా లూలా, న్యాయ శాఖ సమర్ధవంతంగా వ్యవహరించాయని, ప్రజాస్వామ్యా న్ని కాపాడాయని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి ఫెర్నాండో హదద్ బడ్జెట్ రూపకల్పనలో ముఖ్య పాత్ర పోషించారు. దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టారని చయా పేర్కొన్నారు. సామాజిక విధానాలు, సామాజికాభివృద్ధి ప్రాధాన్యతగా ఆర్థిక వ్యవస్థ రక్షణకు చర్యలు తీసుకున్నారని రాజకీయ శాస్త్రవేత్త మైరా గౌలార్ట్ వ్యాఖ్యానించారు. 2016 తర్వాత మొదటిసారిగా ఫెడరల్ ప్రభుత్వంతో బహిరంగ చర్చలు జరిగాయని పీపుల్స్ మూవ్‌మెంట్స్ తెలిపింది. ఆదివాసీల భూములను క్రమబద్ధీకరించడం, అలాగే వ్యవసాయ సంస్కరణల కొరకు ఆవాసాల క్రమబద్ధీకరణ వంటివి వారి ప్రధాన డిమాండ్లలో కొన్ని. మార్చి 21న ప్రభుత్వం మూడు క్విలొంబొలా కమ్యూనిటీలకు భూమి పట్టాలు అందచేసింది.

అసాంజెపై అభియోగాలను ఉపసంహరించండి

• అమెరికాకు బ్రిటీష్ ఎంపీల లేఖ

లండన్ : వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజ్‌ను అమెరికాకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాల్సిందిగా 35మంది బ్రిటీష్ పార్లమెంటేరియన్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు అమెరికా అటార్నీ జనరల్‌కు లేఖ రాశారు. అంతర్జాతీయంగా ప్రముఖ వార్తా సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలో అసాంజె చేసిన కార్యకలాపాలకు, ప్రచురించిన పత్రాలకు అమెరికా జైల్లో 175 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం వుందని ఆరు పార్టీలకు చెందిన ఎంపీలు, లార్డ్ సభ్యులు పేర్కొన్నారు. అవార్డు గ్రహీత జర్నలిస్టు, ప్రచురణకర్త అయిన అసాంజెను ఇలా అమెరికాకు అప్పగించడంవల్ల జర్నలిజంపై తీవ్రమైన ప్రభావం చూపగలదని వారు హెచ్చరించారు. ఇతర జర్నలిస్టులకు, మీడియా సంస్థలకు ఇదొక ప్రమాదకరమైన సాంప్రదాయంగా మారగలదని అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, చట్టబద్ధ పాలనపై అమెరికాకు గల పేరు ప్రతిష్టలను ఇది దెబ్బతీయగలదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు.

రాజుకుంటున్న 'ఉక్కు' ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటుందని ప్రశ్నించారు. కేంద్రం నడపలేని స్టీల్ ప్లాంట్‌ని ఓ రాష్ట్రం నిర్వహించగలదా? అని ప్రశ్నించారు.

అదానీ కోసమే 'విశాఖ స్టీల్'ను అమ్మకానికి పెట్టారు

లాభాలు మోడీ దోస్తులకు... నష్టాలు జాతికి అంకితం : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రధాని మోడీ తన మిత్రుడైన అదానీకి దేశ సంపదను అప్పనంగా దోచి పెడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు విమర్శించారు. అదానీ కోసమే తెలంగాణలోని బయ్యారాన్ని ఎండబెడుతున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ పొట్టగొడుతున్నారని దుయ్యబట్టారు. కేంద్రం చర్యలు తెలుగు రాష్ట్రాలకు తీరని నష్టం కలిగిస్తాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిలా గనుల నుంచి ముడి ఇనుమును సరఫరా చేయడం ద్వారా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయవచ్చని, విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ పని చేస్తే బైలడిలాలో సమీకృత ముడి ఇనుప ఖనిజ పరిశ్రమ (ఇంటిగ్రేటెడ్ ఐరన్ ఓర్ కంపెనీ)ను నెలకొల్పిన అదానీకి నష్టం వాటిల్లుతుందనే ప్రధాని మోడీ దీనిగురించి మాట్లాడటం లేదని విమర్శించారు. ఈ రకంగా లాభాలను తన దోస్తులకు దోచి పెడుతున్న మోడీ.. నష్టాలను మాత్రం ప్రజలపై మోపుతున్నారని దుయ్యబట్టారు.

సిఎం బాధ్యతగా వ్యవహరించాలి

25 నెలలుగా ఉద్యమం నడుస్తోంది. రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని పార్టీలూ మద్దతు ఇచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్రానికి ఉత్తరాలు రాసినా కేంద్రం పట్టించుకోలేదు. స్టీల్ యాజమాన్యం కూడా పట్టించుకోకుండా ట్రాన్సాక్షన్, లీగల్ అడ్వైజర్లను నియమించింది. మూడు లక్షల కోట్ల స్టీల్‌ప్లాంట్ ఆస్తులను ప్రయివేటు ఆస్తులుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. లక్షలాది మంది ప్రజల జీవనాధారమైన స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం కోసం ముఖ్యమంత్రి బాధ్యతగా వ్యవహరించాలి. ఇతర పార్టీలన్నింటినీ కలుపుకొని కేంద్రంపై పోరాడాలి.

-జె.అయోధ్యరాం,
ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గ్యాలేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి యొక్క అమ్మకం కోసం నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం 28.04.2023న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 28.04.2023న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 27.04.2023, సా.5గం.ల లోపు సమర్పించాలి.క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం
4	10147431	శ్రీ. ఏవూరి నాగరాజు (రుణగ్రహీత), శ్రీమతి. ఏవూరి ఇంద్రజ (సహ రుణగ్రహీత)	Rs.39,44,870/- & 23.09.2021	రూ. 14,60,000/- (పద్నాలుగు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,46,000/- (ఒక లక్షా నలభై ఆరు వేల రూపాయలు మాత్రమే)
	స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1 లో ఉన్న ఎపిసిఆర్‌డిఎ విజయవాడ వైడ్ ఎల్.పి.నం. 53/2016 ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాట్ నం.203 లే అవుట్ ప్లాన్ కొలిచే 200 చ.గ.లు., ప్లాట్ నం.204 కొలిచే 150 చ.గ.లు., ప్లాట్ నం.211 కొలిచే 150 చ.గ.లు., ప్లాట్ నం.212 కొలిచే 200 చ.గ.లు. మొత్తం 04 ఓపెన్ ప్లాట్లు కొలిచే 700 చ.గ.లు. ఉన్న హద్దులు: తూర్పు: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు 70-0' అడుగులు., దక్షిణం: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు 90-0' అడుగులు., పడమర: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు 70-0' అడుగులు., ఉత్తరం: ప్లాట్ నం.205 మరియు 210 90-0' అడుగులు. ఈ పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 700 చ.గ.లు. లేదా 585.29 చ.మీ.ల ఖాళీ సైట్ తో పాటు అన్నీ సౌలభ్య మరియు దాని అనుబంధ హక్కులు.				
5	10056 428	శ్రీ. బల్లి వికాస్ (రుణగ్రహీత), శ్రీ. బల్లి నాగేశ్వరరావు (సహ రుణగ్రహీత)	27.04.2021 మరియు రూ.23,28,905/- (ఇరవై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే)	రూ. 15,00,000/- - (పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	రూ.1,50,000/- (ఒక లక్షా యాభై వేల రూపాయలు మాత్రమే)
	స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్: ఎపి, కృష్ణాజిల్లా, ఎస్‌ఆర్‌ఓ మైలవరం-521 230, రెడ్డిగూడెం మండలం, పాతనాగులూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.125/2, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నం.125/2సి, ఎస్‌సి వీధి, డో.నం.1-153/ఎ వద్ద, విస్తీర్ణం ఎసి. 0.14 సెంట్లు. బయటకు ఎసి. 0.33 సెంట్లు తో అన్నీ సౌలభ్య హక్కులు, తో కలిసి ఆర్‌సిసి రూఫ్డ్ భవనంతో గ్రౌండ్ మరియు 1వ అంతస్తులు ఉన్న హద్దులు: అంశం నం.1 : విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు: తూర్పు: డ్రైనేజీ కాలువ, దక్షిణం: బల్లి ఫ్రాన్సిస్ మరియు ఇతరుల ఆస్తి, పడమర: బస్ షెల్టర్, ఉత్తరం: ఎన్‌జిఎస్‌వై రోడ్డు. అంశం నం.2 : విస్తీర్ణం 150 చ.గ.లు. హద్దులు: తూర్పు: ఆరేతమ్మ కాలువ, దక్షిణం: పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, పడమర: కొల్లు కోన్నమ్మ స్థలం, ఉత్తరం: మిక్కిలి జాన్ స్థలం. సైట్ యొక్క అంశం నం.1 మరియు 2 మొత్తం 300 గజాలు. తో అందులో ప్రతిపాదిత నిర్మాణం.				
6	10390 190	శ్రీ. బొడేపుడి నగేష్ (రుణగ్రహీత), శ్రీమతి. బోడెపుడి భారతి (సహ రుణగ్రహీత)	Rs.22,30,210/- & 19.03.2020	రూ.9,90,000/- (తొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ.99,000/- (తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)
	స్థిరాస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, అమరావతి ఎస్‌ఆర్‌ఓ, దిదుగు గ్రామం వద్ద ఉన్న డో.నం.116-3 విస్తీర్ణం ఎసి.1-83 సెంట్లు. మరియు డో.నం.116-1 విస్తీర్ణం ఎసి.0-57 సెంట్లు. ఎపిసిఆర్‌డిఎ వైడ్ ఎల్.పి.నం.20/2018/జిఎన్‌టి ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాన్ హౌసింగ్ ప్లాట్లుగా విభజించబడిన స్థలం లో హరిత ఇన్‌ఫ్రా పేరు తో మరియు డెవలపర్స్ ఫేజ్-1 ఒక ప్లాట్ నం.4 కొలిచే 345 చ.గ.లు. ఉన్న హద్దులు: తూర్పు: ఖాళీ సైట్ లే అవుట్ ప్లాన్ 46-0" అడుగులు., దక్షిణం: గంగిరెడ్డి రామిరెడ్డి యొక్క ఆస్తి 62-2" అడుగులు., పడమర: 60-0 అడుగుల వెడల్పు సర్కారు డొంక 47-3" అడుగులు., ఉత్తరం: ప్లాట్ నం.03 లే అవుట్ ప్లాన్ 72-10" అడుగులు., సైట్ యొక్క ఈ నాలుగు సరిహద్దుల ప్లాట్ నం.4 విస్తీర్ణం 345 చ.గ.లు., లేదా 288.42 చ.మీ.లు.				
7	10229 198	కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి. కొలగాని వీరరాగమ్మ (సహ రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	రూ.5,75,000/- (ఐదు లక్షల డెభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	రూ.57,500/-(యాభై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
	స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్, సుబ్బాయిగూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1 లో ఉన్న, ఎపిసిఆర్‌డిఎ విజయవాడ వైడ్ ఎల్.పి.నం.53/2016 ద్వారా ఆమోదించబడిన లే అవుట్, ప్లాట్ నం.207 లే అవుట్ ప్లాన్ కొలిచే 248.75 చ.గ.లు., ఉన్న హద్దులు: తూర్పు: ప్లాట్ నం.208, దక్షిణం: ప్లాట్ నం.206, పడమర: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్తి. ఈ పేర్కొన్న ఖాళీ స్థలం సరిహద్దుల పరిధిలో 248.75 చ.గ.లు. లేదా 207.97 చ.మీ.లు. తోపాటు అన్నీ సౌలభ్యాలు మరియు దాని అనుబంధ హక్కులు				
3	10391127 & TCHIN04530 00100062186	శ్రీమతి. దుంపల తులసి చలనకుమారి (రుణగ్రహీత), శ్రీ. దుంపల లక్ష్మణరావు (సహ రుణగ్రహీత)	Rs.23,75,442/- & 12.01.2022	రూ.12,10,000/- (పన్నెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,21,000/- (ఒక లక్షా ఇరవై ఒక వేల రూపాయలు మాత్రమే)
	స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ ఎ: కృష్ణాజిల్లా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ తూర్పు, గుణదల ఎస్‌ఆర్‌ఓ, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్.ఎస్.నం.190/8, 193/1, సైట్ కొలిచే 435లి55 చ.గ.లు., ఉన్న హద్దులు: తూర్పు: బి.సాంబశివరావు యొక్క ఆస్తి, దక్షిణం: వి.కన్నియ్య యొక్క ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఐ.ప్రమీళారాణి యొక్క ఆస్తి., ఈ సరిహద్దుల మధ్య పేర్కొనబడని వాటా విస్తీర్ణం 36-00 చ.గ.లు. లేదా 30-09 చ.మీ.లు. మొత్తం నుండి బయట విస్తీర్ణం 435-55 చ.గ.లు. లేదా 364.16 చ.మీ.లు. షెడ్యూల్ బి : పైన పేర్కొన్న మొత్తం ఎ షెడ్యూల్ ఆస్తి "పుల్లమ్మ ఎన్‌క్లేవ్" పేరు మరియు శైలితో అపార్ట్‌మెంట్ల నిర్మాణం అందులో 2వ అంతస్తులోని ఫ్లాట్ నం.301, మూల్యాకనం నం.1812, డో.నం.7-107 ఉన్న హద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.302, దక్షిణం: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్. పై సరిహద్దుల మధ్య 2వ అంతస్తు, ఫ్లాట్ నం.301 కొలిచే 777 చ.అ.లు. ప్లింత్ ఏరియా, 50 చ.అ.లు. కామన్ ఏరియా, పార్కింగ్, తో అన్నీ సౌలభ్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులు, తో పాటు కామన్ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు అనగా మెట్లకేస్, లిఫ్ట్, నీరు, డ్రైనేజి తో కలిపి దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.				

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'ఆధీకృత అధికారికి టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.
ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:
నోట్: ఇ-వేలం 28.04.2023న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ **https://sarfaesi.auctiontiger.net** ద్వారా జరుగుతుంది.
నియమాలు మరియు నిబంధనలు:
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును.
2) ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు.
3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయలు)
4) ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్‌ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును.
5) అధిక్యతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షీణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
7) ఆస్తి యొక్క తనిఖీ **21.04.2023న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** చేపట్టవచ్చును.
8) కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటీ ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది.
9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను.
10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్తిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది.
11) ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లైయిలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు.
12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్. ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), చిరునామా: బి-704, వాల్ స్ట్రీట్-2, ఓరియంట్ క్లబ్, గుజరాత్ కాలేజీ వద్ద, ఇల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, గుజరాత్ (ఇండియా) మొబైల్: 9265562821 మరియు ఫోన్ :079 61200594 / 598 / 559/ 587 / 554 ఇ మెయిల్ ఐడి: Gujarat@auctiontiger.net లేదా మనీష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి: **Manish.bansal@tatacapital.com** ని సంప్రదించవచ్చు. ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి.
13) 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.
14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ https://bit.ly/3ZD4nTD లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.
15. దయచేసి **https://www.tatacapital.com/property-disposal.html** లింక్‌ని కూడా సందర్శించండి.
దయచేసి గమనించండి- టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 12.04.2023
సం/- ఆధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

మీకోసం

ఉల్లిపాయలు, క్యాబేజీ వంటి ఘాటు వాసన వచ్చేవి కోసిన తరువాత చేతులు అదే వాసన వస్తుంటాయి. ఓ గిన్నెలో కొంచెం నీళ్లు పోసి అందులో చెంచా వెనిగర్ గాని, నిమ్మరసం గాని వేసి ఆ నీటితో చేతులు కడిగితే వాసన పోతుంది.

జీవన సౌరభం

ఇనుమును ఎవరూ నాశనం చేయలేరు. దానికి పట్టిన తుప్పే దాన్ని నాశనం చేస్తుంది. అలాగే మనిషిని కూడా ఎవరూ నాశనం చేయరు. అతని చెడు ఆలోచనలే నాశనం చేస్తాయి.

ఎండలు

ఎండలు! ఎండలు!
మండుటెండలు
వేసవి వచ్చే
ఎండలు తెచ్చే
ఎండలు! ఎండలు!
మెండుగ ఎండలు
ఎర్రని మంకెన
పూవులా విరిసె

ఎండలు! ఎండలు!
భుగ భుగ ఎండలు
పిల్లల బడులా
ఒంటి పూటలు
ఎండలు! ఎండలు!
పిల్లలు తిరిగిన
వడదెబ్బ తగులు
మిగిలే బాధలు

ఎండలు! ఎండలు!
నీడకు పొమ్మను
అమ్మ మాట విని
బుద్ధులు వినమను

- బెహరా ఉమామహేశ్వర రావు
92900 61336

దారి చూపండి

చిన్నారులూ, బయటకు వెళ్లిన కోడి పెట్ట తిరిగి తన నివాసానికి చేరుకోవాలి. మరి దారి చూపి సాయం చేయరూ!



నేను గీసిన బొమ్మ

సైరా కౌర్, ఎల్.కె.జి,
షామ్రాక్
ఇంటర్నేషనల్ స్కూలు,
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సకాలంలో వైద్యం అందాలని ...

ఆడుతూ పాడుతూ తిరగాల్సిన వయస్సులో అనారోగ్యం కమ్మేసింది. నిండా 12 ఏళ్లు కూడా లేనప్పుడు ఎముక క్యాన్సర్ కబళించింది. అవగాహన లేమి, సకాలంలో వైద్యులను సంప్రదించకపోవడం వంటి అనేక అనుభవాలు అతని జీవితంలో ఎదురయ్యాయి. వాటన్నింటినీ ఎదుర్కొని క్యాన్సర్‌ను జయించినా తనలా మరెవ్వరూ ఆ బాధ పడకూడదనుకుని నిర్ణయించుకున్నాడు. పెరిగి పెద్దవాడై ఇప్పుడు వైద్యం కరువైన మారుమూల గ్రామాల్లో టెలీ మెడిసన్ సెంటర్స్ నిర్వహిస్తూ ఎంతోమందికి సకాలంలో వైద్యం అందేలా చూస్తున్నాడు. అతని పేరు సందీప్ కుమార్. ఉత్తరప్రదేశ్ కతిచా మారుమూల పల్లెకు చెందినవాడు.

'మా ప్రాంతంలో వైద్య సదుపాయాలు అందుబాటులో వుండేవి కావు. దీంతో అత్యవసర వైద్యం అవసరమైన వారు 65 కిలోమీటర్ల దూరంలోని గోరఖ్‌పూర్ వెళ్లేవారు. అలాంటి చోట నాకు 12 ఏళ్లప్పుడు కుడి చేతిపై ఓ కణితి వచ్చింది. అమ్మానాన్నకు చెప్పకుండా కొన్ని రోజులు నొప్పి భరించాను. ఆ తరువాత చెప్పడంతో ఇంటి చిట్కాలు పాటించారు. అయినా తగ్గకపోవడంతో స్థానిక డాక్టరు వద్దకు తీసుకెళ్లారు. ఆరు నెలలు చికిత్స తీసుకున్నా వ్యాధి నిర్ధారణ కాలేదు. దీంతో బయాప్సికి పంపించారు. అప్పుడే ఎముక క్యాన్సర్ అని నిర్ధారణ అయ్యింది. విషయం తెలిసి అమ్మానాన్న ఎంతో భయపడ్డారు. వెంటనే నన్ను ముంబయి టాటా క్యాన్సర్ మెమోరియల్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు. రోజులు చాలా భారంగా గడిచాయి. పరీక్షలు, బయాప్సిలు, ఆరు కీమోథెరపీలు, శస్త్రచికిత్స ... ఇలా ఒకదాని తరువాత ఒకటి జరిగాయి. దాదాపు రూ.5 లక్షలు ఖర్చయ్యాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో స్వచ్ఛంద సంస్థలు, స్నేహితులు, బంధువుల నుండి డబ్బు సమకూర్చారు. 12 ఏళ్లు కూడా లేని నాకు అవన్నీ భరించడం చాలా కష్టంగా అనిపించేది. కోపం వచ్చేది. ఎప్పుడు కోలుకుంటానా అని ఏడుపొచ్చేది. వైద్య చికిత్స అంతా పూర్తయి క్యాన్సర్ నుంచి కోలుకున్నాక కూడా ఆరు నెలలు ఫిజియోథెరపీ చేసిన తరువాత కాని చెయ్యి కదపడానికి వీల్లేదన్నారు' అంటూ ఆనాటి చేదు అనుభవాలను గుర్తుచేసుకున్నాడు సందీప్.

అలాంటి పరిస్థితుల్లో కూడా ఆ చిన్న వయసులోనే తన చుట్టూ ఉన్న ఇతర పేషెంట్ల నిస్సహాయతను చూసి చలించిపోయాడు. భవిష్యత్తులో వైద్యసాయం కావాల్సిన వారికి ఎలాగైనా సాయం చేయాలని అప్పుడే నిశ్చయించుకున్నాడు.



ఉన్నత విద్య.. సామాజిక సేవ..

అలా క్యాన్సర్‌ను జయించిన సందీప్ టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ నుంచి ఎం సోషియాలజీలో మాస్టర్స్ పట్టా అందుకున్నాడు. ఆ తరువాత ఇండియన్ స్కూల్ ఆఫ్ డెవలపమెంట్ మేనేజ్‌మెంట్ నుండి పిజి డిప్లొమా చేశాడు. తరువాత తను కలలుగన్న సామాజిక సేవ వైపు ప్రయాణించాడు. వి కేర్ ఫౌండేషన్, యాక్సెస్ లైఫ్ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో ఎన్నో ప్రముఖ హాస్పటల్స్‌కు వెళ్లేవాడు. దేశవ్యాప్తంగా అక్కడికి వచ్చే రోగుల్లో ఆత్మస్థైర్యం నింపడం, ఆహారం, వైద్యం అందించడంలో జాప్యం లేకుండా చేయడం వంటి పలు కార్యక్రమాల్లో సంస్థల తరపున పాల్గొనేవాడు. క్యాన్సర్‌ను జయించిన చిన్నపిల్లలతో ఒక బృందం తయారుచేసి హాస్పటల్‌కు తీసుకెళ్లేవాడు. ఇలా రోగులలో ధైర్యం నింపేందుకు వీలైనన్ని కార్యక్రమాలు చేసేవాడు.

'డిగిస్వాస్థ్య' రూపకల్పన..

సామాజిక కార్యకలాపాల్లో తీరిక లేకుండా గడుపుతున్న సందీప్ 2019 లాక్‌డౌన్‌లో తన గ్రామంలో ఎక్కువ రోజులు ఉండిపోవాల్సి వచ్చింది. అయితే అక్కడి పరిస్థితులు గమనించిన అతడికి 17 ఏళ్ల క్రితం తాను వ్యాధి బారిన పడినప్పటి పరిస్థితికి ప్రస్తుతానికి తేడా కనిపించలేదు. అత్యవసర వైద్యం అందే వీలు లేక, సకాలంలో రోగ నిర్ధారణ చేయలేని ఆనాటి అసౌకర్యాలు నేటికీ ఉండడం సందీప్‌ను మరో మార్గం వైపు నడిపించాయి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తనకున్న పరిచయాలతో వివిధ వైద్య నిపుణులు, సాంకేతిక నిపుణులతో చర్చించాడు. వారందరి మద్దతుతో 2020లో 'డిగి స్వాస్థ్య ఫౌండేషన్' పేరుతో టెలి మెడిసిన్ ద్వారా వైద్య సాయం అందించేలా ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించాడు.

ఇల్లే మొదటి కేంద్రం..

ముందుగా తన ఇంటి నుంచి సంస్థ కార్యకలాపాలు మొదలుపెట్టాడు. టెలిఫోన్, వీడియో కాలింగ్ ద్వారా వైద్య నిపుణులతో మాట్లాడే వీలు కల్పించాడు. ఒకపక్క వీడియో కాలింగ్, మరోపక్క నర్సుల సాయంతో వ్యాధి గుర్తించడం, రికార్డు రాయడం చేశాడు. అలా ప్రారంభించిన ఆ మొదటి సెంటర్ విజయవంతంగా నడవడం ప్రారంభించింది. ఆ తరువాత ఆ జిల్లాలోనే మరొకటి, బీహార్‌లోని ముజఫర్‌నగర్‌లో ఇంకోటి, మహారాష్ట్ర పాల్‌ఘర్, తెక్వాడీలో రెండు చోట్ల టెలిమెడిసిన్ కేంద్రాలు ప్రారంభించాడు.

మొదట్లో నమ్మలేదు..

'వీడియో కాల్‌లో వైద్యులతో మాట్లాడేటప్పుడు ప్రజలు నన్ను నమ్మలేదు. ఇంజక్షన్ చేయకుండా రోగిని ముట్టుకోకుండా రోగం ఎలా తగ్గుతుందని ప్రశ్నించేవారు. వారంతా దేశంలోనే ప్రముఖ డాక్టర్లని మీకొచ్చిన వ్యాధిని నిర్ధారణ చేసి సకాలంలో వైద్యం అందేలా చూస్తారని వాళ్లకి చెప్పి ఒప్పించేవాడిని. టాటా హాస్పటల్, కెకె హాస్పటల్, లీలావతి, కెఇఎం, వాడియా వంటి ప్రముఖ హాస్పటల్స్ డాక్టర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యేవారు. కొందరు నామమాత్రపు ఫీజుతో మరికొందరు ఎటువంటి రుసుము లేకుండా వైద్యసాయం చేసేవారు. వారిచ్చిన సలహాలు, సూచనలతో నర్సులు రికార్డు చేసిన రోగి లక్షణాలతో వైద్య నిపుణుల దగ్గరికి 'డిగి స్వాస్థ్య' ద్వారా పంపించేవాళ్లం.

మారుమూల గ్రామాల్లో వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న మా సంస్థ ఇప్పటికి 21,300 మంది రోగులకు సకాలంలో వైద్యం అందేలా చూసింది. 115 మంది వైద్యులు పాల్గొంటున్నారు. సుమారు 600 వైద్య సలహా శిబిరాలు నడిపాం. మొత్తం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 లక్షల 50 వేల మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

పొదుపు చేసిన సొమ్ముతో..

టెలి మెడిసిన్ సెంటర్ నిర్వహించడం ఆషామాషీ కాదు. పెద్ద మొత్తంలో డబ్బు కావాలి. మొదట నేను పొదుపు చేసుకున్న సొమ్ముతో ప్రారంభించినా ఎక్కువ కాలం కొనసాగాలంటే నిధులు కావాలి. స్వతంత్ర వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు డిగి స్వాస్థ్య కార్యక్రమాలు నచ్చి నిధులు సమకూరుస్తున్నారు. భవిష్యత్తులో ప్రముఖ వైద్యులతో ప్రత్యక్షంగా రోగులను కలిసే వీలు కల్పించాలనుకుంటున్నాను. దేశ వ్యాప్తంగా మారు మూల గ్రామాల్లో కూడా 100 టెలి మెడిసిన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యం పెట్టుకున్నాను.

'విరూపాక్ష' ట్రైలర్ విడుదల

సాయితేజ్ హీరోగా నటిస్తున్న 'విరూపాక్ష' చిత్రం నుండి తాజాగా ట్రైలర్ విడుదలచేశారు. సంయుక్త కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను కార్తిక్ దండు తెరకెక్కిస్తున్నారు. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాతగా వ్యవహరించారు. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో గ్రామీణ వాతావరణాన్ని చూపించారు. ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠగా సాగే మిస్టరీ థ్రిల్లర్‌లా కనిపిస్తోంది. సునీల్, సాయిచంద్, అజయ్ పాత్రలు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ నెల 21న ఈ చిత్రం విడుదల కానుంది.

చెల్లి వినవే...

విజయ్ ఆంటోని నటిస్తున్న చిత్రం 'బిచ్చగాడు-2'. బ్రెయిన్ ట్రాన్స్ ప్లంటేషన్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అటు తమిళనాట, ఇటు తెలుగులో మంచి హైపే ఉంది. మరో మూడు రోజుల్లో ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్డేట్‌లను విడుదల చేస్తున్నారు. తాజాగా మూవీలోని 'చెల్లి వినవే..' అంటూ సాగే ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు. అందుకు సంబంధించిన ఓ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకోంటుంది. చేతిపై రాణి పాప అని రాసుంది. చెయి పక్కన గద్ద కూడా ఉంది. విజయ్ ఆంటోని స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ కు జోడీగా కావ్యా థాపర్ నటిస్తుంది.

'మసూద' హీరో కొత్త సినిమా

'మసూద' వంటి హిట్ చిత్రంతో ప్రేక్షకుల్లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్ తాజాగా ఓ సినిమా చేస్తున్నారు ఈ చిత్రం ద్వారా జీజీ దర్శకునిగా పరిచయమవుతున్నారు. ఏషియన్ ఫిల్మ్స్ నారాయణ దాస్ నారంగ్ సమర్పణలో రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై వ్యాపారవేత్త రవి కుమార్ పనస ఈ సినిమాని నిర్మిస్తున్నారు. 'పీరియడ్ యాక్షన్ డ్రామా జానర్ చిత్రమిది. గతంలో ఎప్పుడూ చూడని విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి. టైటిల్, ఇతర వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం' రవి కుమార్ పనస తెలిపారు.

'శాకుంతలం'కు యూ/ఎ సర్టిఫికెట్

హీరోయిన్ సమంత మెయిన్ లీడ్‌రోల్‌లో నటించిన చిత్రం 'శాకుంతలం'. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్లు జోరుగా చేస్తున్నారు మేకర్స్. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నాడు. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో సెన్సార్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతోపాటు సినిమా నిడివి ఎంతో తెలిపింది. రన్‌టైం 142 నిమిషాలు (2 గంటల 22 నిమిషాలు).ఈ చిత్రంలో మలయాళ యాక్టర్ దేవ్ మోహన్ దుష్యంతుడి పాత్రలో నటిస్తున్నాడు. పాన్ ఇండియా కథాంశంతో వస్తోన్న ఈ మూవీలో అనన్య నాగళ్ల, అదితీ మోహన్, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.

16న టైటిల్ అనౌన్స్‌మెంట్



హీరో సూర్య 42 టైటిల్ అనౌన్స్‌మెంట్ రాబోతుంది. పీరియాడిక్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం కొత్తలుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రానికి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సినిమా అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. యోధుడు ఉరుములు, మెరుపుల మధ్య కదనరంగంలోకి ఎంట్రీ ఇచ్చాడు.. అంటూ లాంఛ్ చేసిన లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రం టైటిల్ ఏప్రిల్ 16న అనౌన్స్‌మెంట్ చేయనున్నారు. చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. సూర్య 42 ప్రాజెక్ట్ 2డీ, 3డీ ఫార్మాట్‌లలో 10 భాషల్లో విడుదల కానుంది. దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నాడు.

'పారిజాత పర్వం' పోస్టర్ విడుదల



సునీల్, శ్రద్ధా దాస్, చైతన్య రావు, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న 'పారిజాత పర్వం' చిత్రం నుండి ఇటీవల మూవీ టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహిధర్ రెడ్డి, దేవేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాల సరస్వతి కెమెరామెన్‌గా పని చేస్తున్న 'పారిజాత పర్వం' మూవీకి రీ సంగీతం అందిస్తున్నారు. శశాంక్ వుప్పుటూరి ఎడిటర్ గా, ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి అనంత సాయి సహ నిర్మాత. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖ వాణి, సమీర్ , గుండు సుదర్శన్ తదితరులు పోషించారు.

మురిసిన ముంబయి

రోహిత్ శర్మ అర్ధసెంచరీ • ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు

రోహిత్ శర్మ (65పరుగులు)

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రిమియర్‌లీగ్(ఐపిఎల్)లో ముంబయి ఇండియన్స్ బోణీ కొట్టింది. తొలి రెండు మ్యాచుల్లో ఓడిన ముంబయి జట్టు మంగళవారం జరిగిన ఢిల్లీపై ఆరు వికెట్ల తేడాతో గెలిచి సీజన్-16లో తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. ఢిల్లీ నిర్దేశించిన 173పరుగుల లక్ష్యాన్ని నిర్ణీత 20 ఓవర్లలో పూర్తి చేసింది. చివరి బంతికి 2పరుగులు చేయాల్సిన ముంబయి.. గ్రీన్, టిమ్ డేవిడ్ కలిసి రెండు పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించారు. తొలుత సీనియర్ స్పిన్నర్ పియూష్ చావ్లాకు తోడు పేసర్ బెహ్రెన్‌డార్ఫ్ మూడేసి వికెట్లతో సత్తా చాటడంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 172పరుగులకే కుప్పకూలింది. ఢిల్లీకి ఓపెనర్, కెప్టెన్ డేవిడ్ వార్నర్(51) అర్ధసెంచరీతో రాణించినా.. మిడిలార్డర్ బ్యాటర్స్ ఘోరంగా విఫలమయ్యారు. యశ్ ధుల్(2), రువాన్ పావెల్(4), లలిత్ యాదవ్(2) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఆ తర్వాత అక్షర్ పటేల్(54; 25బంతుల్లో 4ఫోర్లు, 5సిక్సర్లు) బ్యాటింగ్‌లో రాణించడంతో ఢిల్లీ జట్టు ఆమాత్రమైనా స్కోర్ చేయగల్గింది. రిలే మెరిడిత్ ఆఖరి ఓవర్లో అన్రిజ్ నార్జె(5)ను బౌల్డ్ చేయడంతో ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసింది. ఛేదనలో ముంబయికి అదిరే ఆరంభం లభించింది. రోహిత్ శర్మ-ఇషాన్ కిషన్ కలిసి తొలి వికెట్‌కు 71పరుగులు జతచేశారు. ఆ తర్వాత తిలక్ వర్మ(41) కూడా రాణించడంతో ముంబయి జట్టు 15.5 ఓవర్లలో 132పరుగులు చేసి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. సూర్యకుమార్ యాదవ్(0)మరోసారి డకౌట్ కాగా.. టిమ్ డేవిడ్(13), గ్రీన్(17) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. చివరి ఓవర్లో 5పరుగులు చేయాల్సిన ముంబయి.. ఐదు బంతుల్లో 3పరుగులే చేసింది. నోర్జే వేసిన 6వ బంతికి 2పరుగులు తీయడంతో ముంబయి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోహిత్‌కు లభించింది.

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	పా	నె.ర.
లక్నో	4	3	1	6	+1.04
రాజస్తాన్	3	2	1	4	+2.06
కోల్‌కతా	3	2	1	4	+1.37
గుజరాత్	3	2	1	4	+0.43
చెన్నై	3	2	1	4	+0.35
పంజాబ్	3	2	1	4	-0.23
బెంగళూరు	3	1	2	2	-0.80
ముంబయి	3	1	2	2	-0.87
హైదరాబాద్	3	1	2	2	-1.50
ఢిల్లీ	4	0	4	0	-1.57

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

ఐపిఎల్‌లో నేడు..

చెన్నై × రాజస్తాన్
(వేదిక: చెన్నై; రా.7.30గం॥లకు)

ఆవేశ్ ఖాన్ కోడ్ ఉల్లంఘించాడు: బిసిసిఐ



లక్నో: లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ ఆవేశ్ ఖాన్‌పై బిసిసిఐ చర్యలకు ఉపక్రమించింది. బెంగళూరుతో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆవేశ్‌ఖాన్ ఐపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లెవల్-1 ఉల్లంఘనకు పాల్పడ్డాడు. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై ఆఖరి బంతికి సింగిల్ తీసి లక్నోను గెలిపించిన అతను ఉద్రేకాన్ని నియంత్రించుకోలేక పోయాడు. ఆవేశంగా హెల్మెట్‌ను నేలకేసి కొట్టి సంబరాలు చేసుకున్నాడు. దీంతో అతడి ప్రవర్తనను తీవ్రంగా పరిగణించిన బిసిసిఐ చర్యలు తీసుకోనుంది. అవేశ్ ఖాన్ కూడా తన నేరాన్ని అంగీకరించాడని, అయితే.. అతడిపై బిసిసిఐ ఎలాంటి చర్యలు తీసుకోనుందో మ్యాచ్ రిఫరీ నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్ జరిమానాకు గురయ్యాడు. స్లో ఓవర్ రేటు కారణంగా మ్యాచ్ రెఫరీ అతడికి రూ.12 లక్షల జరిమానా విధించారు.

ప్రియాంశు కెరీర్ బెస్ట్

బిడబ్ల్యుఎఫ్ తాజా ర్యాంకింగ్స్‌లో 38వ స్థానం

లాసన్నె: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య(బిడబ్ల్యుఎఫ్) తాజా ర్యాంకింగ్స్‌లో ఓర్లీన్ మాస్టర్స్ టైటిల్ నెగ్గిన ప్రియాంశు రాజవత్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో నిలిచాడు. బిడబ్ల్యుఎఫ్ మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ప్రియాంశు 38వ స్థానానికి ఎగబాకాడు. ఆదివారం జరిగిన ఓర్లీన్ మాస్టర్స్ టోర్నీ ఫైనల్లో ప్రియాంశు 21-15, 19-21, 21-16తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొన్నాసెన్‌పై సంచలన విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రియాంశు 30,786పాయింట్లతో సింగిల్స్‌లో భారత షట్లర్లలో 4వ స్థానంలో నిలిచాడు. తాజా ర్యాంకింగ్స్‌లో లక్ష్యసేన్ 24, కిదాంబి శ్రీకాంత్ 23, స్థానాల్లో నిలువగా.. హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ టాప్-10లో చోటు దక్కించుకొన్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లోనూ ప్రణయ్ కెరీర్ బెస్ట్ ర్యాంక్ 8వ స్థానానికి నిలబెట్టుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు 11, సైనా నెహ్వాల్ 31వ ర్యాంకుల్లో ఉన్నారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ 6వ ర్యాంక్‌కు ఎగబాకగా.. ఎంఆర్ అర్జున్-ధృవ్ కపిల జోడీ 27వ స్థానంలో ఉన్నారు. మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట 20, మిక్స్‌డ్ డబుల్స్‌లో త్రీసా-ఇషా భట్నాగర్ జంట 29వ స్థానాల్లో నిలిచారు.

టాప్‌లోనే ఇషాన్

ఆలిండియా ఫిడే ర్యాంకింగ్ చెస్ టోర్నీ

ముంబయి: ఆలిండియా ఫిడే ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో 12ఏళ్ల ఇషాన్ టెండూల్కర్ తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. మంగళవారం జరిగిన 6వ రౌండ్ పోటీలో ఇషాన్ గెలిచి 5.5పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. 6వ రౌండ్ పోటీలో ఇషాన్ 2వ సీడ్ సౌరవ్ ఖర్డేకర్‌పై విజయం సాధించాడు. దీంతో 6వ రౌండ్ ముగిసేసరికి మరో ముగ్గురితో కలిపి సంయుక్తంగా 5.5పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. ఇక టాప్‌సీడ్ 14ఏళ్ల కె. జైస్వాల్(ఇఎల్‌ఓ 1356) మూడోసీడ్ రాఘవ్ శ్రీవాస్తవ్(ఇఎల్‌ఓ 2066)పై గెలిచాడు. మొత్తం 11మంది ప్లేయర్స్‌మధ్య జరిగే ఈ టోర్నమెంట్‌లో టైటిల్ విజేతకు రూ.3లక్షల నగదుతోపాటు ట్రోఫీ దక్కనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68